శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 6, సంచిక 12 | నవంబర్ 2026 | పుటలు 24

ఈ సంచికలో...

3-5	సమాజ వార్తవాహిని
6	కీర్తి కిరీటాలు
7	సంపాదకీయం
7	ముఖాముఖీ
8-10	ఆలంబన క్షేత్రం
11	ఏ.ఐ.ఎస్.కే.ఏ.
12	తెలంగాణ
13-15	ఆంధ్ర ప్రదేశ్
16	ఛత్తీస్గఢ్
16	ఒడిశా
16-17	కలం స్నేహితులు
18	వివాహ వేదిక
19	మన యూట్యూబర్లు
20	ప్రతిభాస్థలి
21-22	భువన కరణం
22	ఆరోగ్యమస్తు
23	వ్యవస్థాపక సీమ
23-24	ఐక్యవేదిక విశేషాలు

మన జాతి ఐక్యత, అభివృద్ధి, పరస్పర సహకారం కోసం ....

అందరికీ నమస్కారములు. 🙏

పెద్దలకు నా వినమ్ర నమస్కారములు, చిన్నవారికి నా ఆశీస్సులు.

మన జాతికి చెందిన వారు వివిధ జిల్లాలలో, పట్టణాలలో, గ్రామాలలో అనేక సంఘాలుగా ఏర్పడి, తమ తమ పరిధిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే, ఆయా సంఘాలన్నీ పరస్పర సహకారంతో, సమన్వయంతో ముందుకు సాగితే మన జాతి ఐక్యత మరింత బలపడటమే కాకుండా, భవిష్యత్ తరాలకు కూడా మంచి మార్గదర్శకత్వం లభిస్తుంది.

ఈ నేపథ్యంలో, మన జాతి అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నా ఆలోచనలను నాలుగు ముఖ్యమైన అంశాల రూపంలో మీ ముందుంచుతున్నాను. మన జాతిలో అందరూ మేధావులే అనే నమ్మకంతో, ఈ సూచనలను సానుకూల దృక్పథంతో అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను.

1. పిక్నిక్‌లు —ఐక్యతకు వేదికలు

జిల్లా స్థాయిలో పిక్నిక్‌లు నిర్వహించేటప్పుడు, ఆయా ప్రాంతాలలో ఉన్న వివిధ సంఘాలన్నింటినీ సమన్వయం చేసుకొని కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

ఉదాహరణకు: విజయనగరం లో ఉన్న వివిధ సంఘాలన్నీ కలిసి ఒకే వేదికపై పిక్నిక్‌లు లేదా ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తే, మన జాతికి చెందిన వారందరూ ఒకరినొకరు పరిచయం చేసుకోవడానికి, పరస్పర ఆత్మీయతను పెంపొందించుకోవడానికి అవకాశం ఉంటుంది.

ఇలాంటి కార్యక్రమాల ద్వారా మన మధ్య ఐక్యత, స్నేహభావం, సహకార స్ఫూర్తి పెరుగుతాయి. తద్వారా మన జాతి ఐక్యతతో పాటు నైతిక విలువలు కూడా మరింత బలపడతాయని నా విశ్వాసం.

2. వివాహ వేదిక —అందరికీ ఒకే వేదిక

వివాహ వేదికను ఏర్పాటు చేసి, నిర్వహించడం అనేది అధిక ఖర్చుతో కూడుకున్న విషయం. దీనిని ఒక వ్యక్తి లేదా ఆర్థిక వనరులు పరిమితంగా ఉన్న ఒక్క సంఘం మాత్రమే నిర్వహించడం కష్టసాధ్యం. అందువల్ల, ఆర్థికంగా సహకరించగల వ్యక్తులు, వివిధ సంఘాల ప్రతినిధులు కలిసి ముందుకు రావాలి.

ఉదాహరణకు: విశాఖపట్నంలో మన జాతికి చెందిన అనేక సంఘాలు, మ్యారేజ్ బ్యూరోలు తమ తమ పరిధిలో వివాహ సంబంధాల సేవలు అందిస్తున్నాయి. ప్రతి ఒక్కరూ తమ ప్రత్యేకతను కొనసాగిస్తూనే, అందరూ కలిసి ఒక ఉమ్మడి వివాహ వేదికను ఏర్పాటు చేసుకుంటే మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.

దీనివల్ల వివాహ సంబంధాల కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులకు, వారి తల్లిదండ్రులకు విస్తృతమైన అవకాశాలు లభిస్తాయి. సంఘాల మధ్య అనవసరమైన పోటీ తగ్గి, పరస్పర సహకారం పెరుగుతుంది. మన జాతికి చెందిన కుటుంబాలకు ఒకే వేదిక ద్వారా సేవలు అందించినట్లవుతుంది.

సంఘాల ప్రత్యేకతను కాపాడుకుంటూనే, ఉమ్మడి ప్రయోజనాల కోసం కలిసి పనిచేయడం మనందరి లక్ష్యం కావాలి.

(తదుపరి పేజీలో కొనసాగింపు)

కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

మన జాతి ఐక్యత, అభివృద్ధి, పరస్పర సహకారం కోసం ....

(మునుపటి పేజీ నుండి కొనసాగింపు)

3. ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయం

మన జాతికి చెందిన ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు అనుకోని సమస్యలను ఎదుర్కొన్నప్పుడు, వారికి సాధ్యమైనంత సహాయం అందించడం మనందరి సామాజిక బాధ్యతగా భావించాలి.

ఈ విషయంలో పారదర్శకమైన, నమ్మకమైన విధానాన్ని అనుసరించవచ్చని నా అభిప్రాయం.

ఆర్థిక సహాయం కావలసిన వ్యక్తి లేదా కుటుంబసభ్యులలో ఒకరు రిజిస్టర్ అయిన సంఘం కార్యవర్గ సభ్యులను ఫోన్ ద్వారా లేదా వ్యక్తిగతంగా సంప్రదించి తమ పరిస్థితిని వివరించాలి.

సంబంధిత సంఘం ప్రతినిది సాధ్యమైనంతవరకు సమస్య యొక్క వాస్తవ పరిస్థితులను పరిశీలించి, అవసరమైన సహాయం ఎంత మేరకు కావాలో అంచనా వేయాలి.

సహాయం అవసరమైన వ్యక్తి అనుమతితో, వారి బ్యాంకు ఖాతా వివరాలు మరియు సహాయం అవసరమైన కారణాన్ని సంబంధిత గ్రూపులో గోప్యతకు భంగం కలగకుండా వివరించాలి.

ఆ గ్రూపులో ఉన్న దాతలు తమకు సాధ్యమైన మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాకు పంపే విధంగా ఏర్పాటు చేయగలరు

దీనివల్ల ఎవరు ఎంత సహాయం అందించినా, ఆ మొత్తం నేరుగా లబ్ధిదారునికి చేరుతుంది. మధ్యవర్తిత్వం తగ్గుతుంది. అవసరమైన వ్యక్తికి సకాలంలో సహాయం అందుతుంది.

దాతల పేర్లను బహిరంగంగా ప్రకటించకుండా, వారి గోప్యతను గౌరవించడం కూడా మంచిదే. అయితే, సహాయం అందినట్లు ధృవీకరణ ఉండేలా చూసుకోవాలి.

దానం అనేది ప్రచారం కోసం కాదు; ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం కోసం. మనం చేసిన సహాయాన్ని ప్రదర్శించుకోవడం కంటే, ఒకరి కష్టాన్ని తీర్చగలిగామనే తృప్తి పొందడం గొప్ప విషయం.

4. రిజిస్టర్ అయిన సంఘాలకు ఆర్థిక సహకారం

ఏ సంఘమైనా తన కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహించాలంటే ఆర్థిక వనరులు అవసరం. నిధులు లేకపోతే మంచి లక్ష్యాలు, ఆశయాలు ఉన్నప్పటికీ అనేక కార్యక్రమాలు ముందుకు సాగలేవు.

ఈ నేపథ్యంలో, భవిష్యత్తులో మన జాతికి సంబంధించిన కార్పొరేషన్‌కు అధ్యక్షులు నియమితులై, ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరైన సందర్భంలో, నిబంధనలకు అనుగుణంగా రిజిస్టర్ అయిన సంఘాలకు కూడా తగిన సహాయం అందించే విధానాన్ని పరిశీలించాలి.

అదేవిధంగా, మన జాతికి చెందిన వ్యక్తులు వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న గ్రూపుల ద్వారా, సభ్యులు తమకు సాధ్యమైనంత మొత్తాన్ని నెలవారీ విరాళంగా అందించే విధానాన్ని రూపొందించవచ్చు.

అయితే, ఈ విధానం పారదర్శకంగా, స్వచ్ఛందంగా, అందరి అంగీకారంతో అమలు కావాలి. అందుకోసం:

సంఘం లేదా గ్రూపు పేరుతో ప్రత్యేక బ్యాంకు ఖాతా నిర్వహించాలి.

అందిన విరాళాలు, ఖర్చుల వివరాలను క్రమం తప్పకుండా కార్య వర్గ సభ్యులకు తెలియజేయాలి

ప్రతి సంవత్సరం మన జాతికి చెందిన అర్హతగల చార్టర్డ్ అకౌంటెంట్ (CA) ద్వారా ఖాతాలను ఆడిట్ చేయించాలి.

ఆడిట్ నివేదికను సభ్యులందరికీ అందుబాటులో ఉంచాలి.

నిధులను నిర్ణయించిన లక్ష్యాలకు మాత్రమే వినియోగించాలి.

ఇలాంటి విధానం అమలులో ఉంటే ఆర్థిక వ్యవహారాలపై సభ్యులకు నమ్మకం పెరుగుతుంది. అనవసరమైన అపోహలు, వివాదాలు తలెత్తకుండా ఉంటాయి. సంఘాలు మరింత బాధ్యతాయుతంగా పనిచేయడానికి అవకాశం ఉంటుంది.

దాతలు తమ పేర్లను ప్రచారం చేసుకోవాలనే ఉద్దేశంతో కాకుండా, మన జాతి అభివృద్ధికి తోడ్పడాలనే సద్భావనతో విరాళాలు అందిస్తే మరింత మంచిది. దాతల గోప్యతను గౌరవిస్తూనే, నిధుల వినియోగంలో మాత్రం పూర్తి పారదర్శకత పాటించాలి.

నా వినమ్ర విజ్ఞప్తి

పైన పేర్కొన్న నాలుగు అంశాలు నా వ్యక్తిగత ఆలోచనలు, సూచనలు మాత్రమే. ఎవరి మనోభావాలను దెబ్బతీయడం కానీ, ఏ సంఘాన్ని తక్కువ చేసి మాట్లాడటం కానీ నా ఉద్దేశం కాదు.

మన జాతికి చెందిన వివిధ సంఘాలు తమ తమ పరిధిలో చేస్తున్న సేవలను గౌరవిస్తూనే, ఉమ్మడి ప్రయోజనాల కోసం పరస్పరం సహకరించుకుంటే మరింత గొప్ప ఫలితాలు సాధించవచ్చని నా నమ్మకం.

మన మధ్య సంఘాలు వేర్వేరుగా ఉండవచ్చు; కానీ మన జాతి అభివృద్ధి అనే లక్ష్యం మాత్రం ఒక్కటే కావాలి.

మనలో ఉన్న ప్రతిభను, ఆర్థిక వనరులను, సేవాభావాన్ని సమన్వయం చేసుకొని, అవసరమైన వారికి అండగా నిలిచి, భావితరాలకు మంచి మార్గాన్ని చూపుదాం.

మన జాతిలో ఐక్యత పెరగాలి. ఆప్యాయత, ఆత్మీయత, పరస్పర సహకారం వర్ధిల్లాలి. మన జాతికి చెందిన ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలి. మన సంఘాలు ఆదర్శప్రాయంగా నిలవాలి.

ఇదే నా ఆకాంక్ష. ఇదే నా వినమ్ర విజ్ఞప్తి.

ధన్యవాదములు. 🙏

- ఉరిటి దుర్గా ప్రసాద్


28-10-2026

సమాజ వార్తవాహిని

రాజకీయ రంగం లో శిష్టకరణములు

మన రాష్ట్రం లో ఇపుడు జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేస్తున్న మన శిష్ట కరణం అభ్యర్థులందరికీ శిష్ట కరణాల అందరి తరపున శుభాకాంక్షలు ..

టీడీపీ, జనసేన, బీజేపీ, సీపీఐ తదితర పార్టీల తరపున ఎన్నికల బరిలో ఉన్న మన శిష్ట కరణం ప్రముఖులకు సపోర్ట్ చేద్దాం. ఇందుకు మనవారు చేయవలసినది .. వారు పోటీ చేస్తున్న ప్రాంతం లో మీ ఓటు ఉన్నట్టయితే..మీరు ఉద్యోగరీత్యా ఏ ఊరిలో ఉన్నా నరే తప్పకుండా ఎన్నికల తేదీ నాడు మీరు అక్కడికి వచ్చి ఓటు మన వారికి వేయండి..ఎందుకంటే ప్రతీ ఒక్క ఓటు కూడా విలువైనదే..



1) శ్రీమతి బెలగాం కరుణ గారు పార్వతీపురం మున్సిపల్ చైర్మన్ గా టీడీపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్నారు..నామినేషన్ ఈ ఆదివారం 18-10-2026 నాడు వేసే అవకాశం ఉంది.వీరిని తప్పకుండా అత్యంత మెజారిటీ తో గెలిపించుకోవలిన బాధ్యత మనందరిపై ఉంది..వీరికి శుభాకాంక్షలు తెలియజేద్దాం.




2) శ్రీ మంత్రి శంకరనారాయణ గారు(శ్రీ మంత్రి రాజశేఖర్ గారి సోదరులు) GVMC 96 వార్డు కార్పొరేటర్ గా YSRCP పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్నారు..16-10-2026 నాడు నామినేషన్ వేశారు.వీరికి శుభాకాంక్షలు తెలియజేద్దాం. ఆ వార్డులో ఉన్న మన శిష్ట కరణాల ఓట్లన్నీ వీరికే వేయాలి



3) GVMC 77 వ వార్డు కార్పొరేటర్ గా శ్రీమతి రేగులవలస విమల గ CPM పార్టీ అభ్యర్థిగా పోటీ లో ఉన్నారు.



4) శ్రీ బలివాడ రామ సంతోష్ AAP పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.వీరికి శుభాకాంక్షలు తెలియజేద్దాం.



5) పాలకొండ నగర పంచాయతీ 20 వ వార్డు మెంబర్ గా శ్రీ బాసూరు కాంతారావు గారు YSRCP అభ్యర్థి గా పోటీ చేయుచున్నారు.వీరికి శుభాకాంక్షలు తెలియజేద్దాం.



6) డబ్బీరు కరుణ - నర్సీపట్నం



7) నిరంతర సామాజిక సేవకులు శ్రీనివాస్ వీణం వారి సతీమణి శ్రీమతి నాంచారమణి వీణం పేద లో 19 వ వార్డు టీడీపీ పార్టీ కూటమి అభ్యర్థినిగా పోటీ చేస్తున్న సందర్భంగా 8 వ సచివాలయంలో నామినేషన్ పత్రాలు దాఖలు చేసి మన గెలుపు ప్రగతికి మలుపు అని నిరూపించుకోవాలని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృతజ్ఞతలు,దీవెనలు అందించి వారి నైతిక మద్దతు కూడిన శుభాశీస్సులు అందించారు



8) ఎలమంచిలి నుండి మున్సిపల్ చైర్ పర్సన్ గా శ్రీమతి నాగు మంత్రి శాంతి - కాంగ్రెస్



9) కిర్లంపూడి మండల, బూరుగుపూడి గ్రామ ఏం పిటిసి అభ్యర్థి గా శ్రీ వేణుమ్ మల్లేష్ ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్నారు



10) గజపతి నగరం మండలం లో పురిటి పెంట గ్రామం నుండి వైస్సార్ పార్టీ నుండి ఎంపీటీసీ అభ్యర్థి గా పోటీ చేయనున్న శ్రీ రేగ నరేష్ (గోవిందు)



11) పార్వతీపురం మున్సిపాలిటీ 23 వ వార్డు టీడీపీ పార్టీ అభ్యర్థి గా శ్రీ గొడబ వెంకటగిరి పట్నాయకు పోటీ చేస్తున్నారు .



12) GVMC విశాఖపట్నం ఎన్నికలలో సాగర్ నగర్ 11 వ వార్డు కార్పొరేటర్ స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థి గా గ్యాస్ సిలిండర్ గుర్తుపై పోటీ చేస్తున్నారు శ్రీ పట్నాయకుని సుధాకర్ .



13) 7వ వార్డు రాజీవ్ గృహకల్ప మారికవలస కాలనీలో ....శ్రీ పోతిన హనుమంతరావు కుమార్తె ...వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు, ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న శ్రీ కళ్లేపల్లి శంకర్ రావు.



14) ఎలమంచిలి లోని 26 వ వార్డు కౌన్సిలర్ పదవికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేయుచున్ను శ్రీ నాగుమంత్రి నరసింహ సత్య సాయి కాంతారావు



15) విజయనగరం మున్సిపాలిటీ లో మున్సిపల్ చైర్ పర్సన్ గా ఇండిపెండెంట్ అభ్యర్థి గా ఫ్రూట్ గుర్తుపై డాక్టర్ శ్రీమతి చౌదరి స్నిగ్ధ పోటీ చేస్తున్నారు.



16) కోటబొమ్మాళి MPTC ఎన్నికలలో ఎంపీటీసీ 1 అభ్యర్థి గా YSRCP పార్టీ తరపున పోటీ చేస్తున్నారు శ్రీమతి డబ్బీరు వరలక్ష్మి (వైఫ్ ఆఫ్ శ్రీ డబ్బీరు ప్రదీప్

సమాజ వార్తవాహిని

రాజకీయ రంగం లో శిష్టకరణములు



17) 19) శ్రీ బెహరా భాస్కర రావు ని వారి యొక్క రాజకీయ చతురతను, అపార అనుభవాన్ని, సేవా నైపుణ్యాన్ని మరియు నాయకత్వ పటిమను గుర్తించి, జనసేన పార్టీ అధిష్టానం వారు విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గానికి పార్టీ ఇంచార్జ్ గా నియమించినందుకు అఖిల భారత శిష్టకరణం సంఘం (AISKA) తరపున హృదయపూర్వక అభినందనలు. రాబోయే రోజుల్లో మీరు విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుండి శాసనసభ్యులు (MLA) గా అఖండ విజయం సాధించి, ప్రజా సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనసారా ఆకాంక్షిస్తూ,

18) వైస్సార్సీపీ మహిళావిభాగ అధ్యక్షురాలు శ్రీమతి డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ ఎన్నిక ల ప్రచారం లో . .



19) పాత 88వ వార్డు కొత్త 113 వార్డ్ విస్తృత స్థాయి సమావేశం లో మాజీ శాసనసభ్యులు పెందుర్తి నియోజకవర్గ అన్నమరెడ్డి అదీవ్ రాజు తో - శేఖర్ మంత్రి శ్రీనివాసరావు



20) 22) 19/10/26- విశాఖపట్నం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్సీపీ మేయర్ అభ్యర్థి గౌరవనీయురాలు శ్రీమతి వరుదు కళ్యాణి గని శిష్టకరణం సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.



కమ్యూనిటీ మద్దతు ఎల్లపుడూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి, మీకు అండగా ఉంటుందని అది మీ గెలుపుకు దోహద పడుతుందని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ బీసీ కార్పొరేషన్ - శిష్టకరణం చైర్ పర్సన్ శ్రీమతి కె. అనూషా పట్నాయక్ ,, రాష్ట్ర బీసీ వైఎస్ఆర్సీపీ శిష్టకరణం విభాగం అధ్యక్షులు శ్రీ S.N.K. మహంతి, ఆల్ ఇండియా శిష్టకరణం అధ్యక్షులు శ్రీ కె. బెనర్జీ గ తో పాటు శిష్టకరణం కమ్యూనిటీ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని మేడంను ఘనంగా సన్మానించి, రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు..

అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ కె.కె. రాజు గారితో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. రాబోయే మేయర్ మరియు కార్పొరేటర్ ఎన్నికలకు సంబంధించి కమ్యూనిటీ స్థాయిలో జోన్ వారీగా, మండల వారీగా ఇంచార్జ్ ల నియామకం, విజయానికి తీసుకోవాల్సిన వ్యూహాలపై చర్చించడం జరిగింది. కమ్యూనిటీ అండతో విజయాన్ని సాధించేందుకు అందరం కలిసి ముందుకు సాగుతామని తీర్మానించడం జరిగింది.

21) భీమిలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్తగా నియమింపబడిన శ్రీమతి బొత్స అనూషా గారిని గౌరవ పూర్వకముగా కలసిన శిష్ట కరణ విభాగం రాష్ట్ర అధ్యక్షులు snk మహంతి, మాజీ చైర్ పర్సన్ శ్రీమతి అనూషా పట్నాయక్, విశాఖ జిల్లా శిష్టకరణ విభాగం అధ్యక్షులు సర్వ శ్రీ మానాపురం శ్రీనివాస్ పట్నాయక్, రాష్ట్ర కార్యదర్శి జయతి ఉమా మహేశ్వరరావు, గాజువాక శిష్టకరణ విభాగం అధ్యక్షులు దశమంతరావు కృష్ణారావు, సీనియర్ నాయకులు శశిధర్ పట్నాయక్, మానాపురం శ్రీనివాసరావు తదితరులుothers.





22) అధికారిక కార్యక్రమంలో పాల్గొనడానికి విశాఖపట్నం విచ్చేసిన కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజనాథ్ సింగ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి అభివాదం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతాపార్టీ నాయకురాలు శ్రీమతి గొడబ ప్రేమ కుమారి

23) 25) 25-10-2026 నాడు పార్వతీపురం రైతు బజార్ దరి పెన్షనర్స్ హాల్ లో ఆంధ్ర ప్రదేశ్ శిష్ట కరణ సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు గారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పార్వతీపురం మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి , టీడీపీ పార్టీ అభ్యర్థి శ్రీమతి బెలగాం కరుణ గారికి మద్దతు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ శిష్ట కరణ సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు గారు మాట్లాడుతూ శిష్ట కరణ ప్రముఖులు , శిష్ట కరణం సంఘం ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ జయప్రకాష్ నారాయణ గారి సతీమణి శ్రీమతి కరుణ గారికి మన సంఘం తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని ప్రకటించారు. మన సామాజిక వర్గమంతా తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు..దీనికి స్థానిక శిష్టకరణ సంఘ నాయకులు శ్రీ డొంకాడ లక్ష్మణరావు గారి ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. రాయగడ,విశాఖపట్నం, విజయనగరం ,శ్రీకాకుళం సాలూరు నుండి వచ్చి హాజరయిన జిల్లా మరియు స్థానిక సంఘనాయకులు శ్రీ నన్ మూర్తి, శ్రీ ప్రభాకర దాస్, శ్రీ రామశంకర్, శ్రీ మూర్తి పట్నాయక్, శ్రీ జీ వీ శ్రీనివాసరావు, శ్రీ సదాశివుని లక్ష్మణ రావు, శ్రీ రామ్మోహన్ పాత్రో మాస్టారు తో పాటు పార్వతీపురం స్థానిక శిష్ట కరణ ప్రముఖులు శ్రీ donkada లక్ష్మణరావు అందరూ హాజరయి తమ సంఘీభావం తెలిపారు. తదుపరి సాయంత్రం 32 వ వార్డు టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి కోసం ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు.



24) 26) స్వల్ప అస్వస్థ టు కిమ్స్ విశాఖపట్నం లో ట్రీట్‌మెంట్ తీసుకొని రాయగడ వచ్చిన రాయగడ మున్సిపల్ చైర్మన్ & ప్రముఖ న్యాయవాది శ్రీ పి. మహేష్ పట్నాయక్ ను శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు సన్మానించారు.



సమాజ వార్తవాహిని

రాజకీయ రంగం లో శిష్టకరణములు

25) 27) విశాఖ జిల్లా వైఎస్ఆర్సీపీ ప్రచార విభాగం అధ్యక్షులు గొడబ మనోజ్ కుమార్ జన్మదినము సందర్భముగా విశాఖ జిల్లా శిష్ట కరణ విభాగం అధ్యక్షులు మానాపురం శ్రీనివాస్ పట్నాయక్ మరియు 76వ వార్డు అధ్యక్షులు మంత్రి శంకర నారాయణ వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.





26) 28) తేదీ 26 అక్టోబర్ 2026న 39వ వార్డు కూటమి (బిజెపి) కార్పొరేటర్ అభ్యర్థి శ్రీ జోగా దామోదర్ యాదవ్ గారి ఎన్నికల ప్రచారంలో దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ, విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్ ి మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ దామోదర్ యాదవ్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతూ విజయం దిశగా ముందుకు పోతూ ఉన్నారు. మంత్రి శాలివాహన్, బిజెపి సీనియర్ నాయకులు, ధర్మకర్త, శ్రీ జగన్నాథ స్వామి దేవస్థానం విశాఖపట్నం.

27) విశాఖ శిష్టకరణం సేవా సంఘం పారిశ్రామిక ప్రాంతంలో నివసిస్తున్న మన శిష్ట కరణ కుటుంబ సభ్యులు యావన్మందికి నా హృదయ పూర్వక నమస్కారములు

మన పారిశ్రామిక ప్రాంతంలో నివసిస్తున్న రేగులవలస విమల గారు 77వ వార్ి అభ్యర్థిగా సిపిఎం పార్టీ తరపున జీవీఎంసీ 77వ వార్డులో కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేయుచున్నారు.మన కులం వాళ్ళకి పార్టీ తరపున ఈ అవకాశం రావడం అదృష్టంగా భావించాలి.ఈ వకాశాన్ని అందిపుచ్చుకొని మనవాళ్లంతా ముందుకు వచ్చి విమల గారి గెలుపుకు కృషిచేయవలసినదిగా వినమ్రత తో వేడుకొంటుయున్నాను.

తేది: 23.10.2026న మన పారిశ్రామిక ప్రాంత శిష్టకరణ సంఘం తరపున మన అధ్యక్షులు శ్రీనాగమంత్రి నాగేశ్వరావు ఉపాధ్యక్షులు శ్రీ కుదమ శ్రీనివాసరావు గౌ "అధ్యక్షులు శ్రీగర్భాంగౌరిశంకరరావు ప్రధాన కార్యదర్శి శ్రీ గొడబ జనార్ధరావు గారు కోశాధికారి శ్రీగిట్టిపల్లి భాస్కరరావు గారు మరియుకరగవలస వెంకట రమణ గారు, గొడబ రమేష్ గారు, విశ్వేశ్వరరావు గారు, ఊరిటి శ్రీనివాస రావు గారు కంటి మహంతి ప్రసాద్ గారు, బగ్గం ప్రసాద్ గారు వాడాడ చంద్రశేఖరరావు మరికొంత మంది కమిటీ సభ్యులు కలసి. ప్రసిడెంట్ అధ్యర్యములో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయడం జరిగినది. 77వవార్డ్ లో ఆర్. విమలగారిని గెపించుకొని మన తరపున ఆమెను కార్పొరేషన్ కి పంపించి మన సమస్యలు పరిష్కరించుకుందాం.మన కుల ఐక్యతను చాటుకుందాం

వాడాడ చంద్రశేఖరరావు

28) శ్రీమతి మానాపురం లావణ్య.. శ్రీకాకుళం జిల్లా జాడుపూడి MPTC 1 టీడీపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్నారు. ఈమె శ్రీ తిలక్ పట్నాయక్, వైజగ్ వారి అన్న కూతురు.

రాజకీయ కార్యకలాపాలకు సంబంధించి మరికొంత సమాచారం ఏమైనా ఉంటే, దయచేసి మాకు తెలియజేయండి; తద్వారా మేము దానిని తదుపరి సంచికలో చేర్చుతాము.

సేకరణ –సదాశివుని లక్ష్మణ రావు & జె.వి. చంద్రబాబు
సంకలనం –జె.వి. చంద్రబాబు

వివిధ ప్రాంతాలలో శిష్టకరణం కార్తీక వనభోజనాలు

ఇది సుదూర ప్రాంతాలలో ఉన్న శిష్టకరణాల సమాచారం కోసం మాత్రమే.. ఇది ఆహ్వానం గా పరిగణించకూడదు.. నిర్వాహకులనుండి వ్యక్తిగతం గా వచ్చేది మాత్రమే ఆహ్వానం ..

1) తెలంగాణా స్టేట్ శిష్ట కరణం అసోసియేషన్ వారి పిక్నిక్ 15-11-2026 ఆదివారం నాడు హైదరాబాద్ నారాయణగూడ లో నిర్వహిస్తున్నారు

2) విశాఖ శిష్ట కరణం సేవా సంఘం కంచరపాలెం వారు 15-11-2026 ఆదివారం నాడు విశాఖపట్నం లో నిర్వహిస్తున్నారు. మెగా వివాహపరిచయ వేదిక కూడా నిర్వహిస్తారు



3) పార్వతీపురం శిష్ట కరణం సంఘం వారు 29-11-2026 ఆదివారం నాడు పార్వతీపురం లో నిర్వహిస్తున్నారు

4) కొమరాడ మండలం శిష్ట కరణం సంఘం వారు 6-12-2026 నాడు పిక్నిక్ నిర్వహించడానికి నిర్ణయించారు


5) రాజమండ్రి శిష్ట కరణం సంఘం వారి పిక్నిక్ 22-11-2026 నాడు నిర్వహించడానికి నిర్ణయించారు

6) గరివిడి గుర్ల మరియు మెరకముడిదాం మండలం శిష్ట కరణ సంఘం వారు 22-11-2026 నాడు నిర్వహించడానికి నిర్ణయించారు. వివాహ పరిచయ వేదిక కూడా నిర్వహిస్తారు



7) శిష్ట కరణం వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ వారు 6-12-2026 నాడు పిక్నిక్ నిర్వహించడానికి నిర్ణయించారు. మెగా వివాహ పరిచయవేదిక కూడా నిర్వహిస్తారు

8) శ్రీకాకుళం జిల్లా మరియు పట్టణం శిష్ట కరణ సంఘాల ఆధ్వర్యంలో 22-11-2026 నాడు పిక్నిక్ నిర్వహించడానికి నిర్ణయించారు.



9) సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ వారు 15-11-2026 నాడు పిక్నిక్ నిర్వహించడానికి నిర్ణయించారు

10) విజయనగరం పట్టణ శిష్ట కరణం సంఘం వారి ఆధ్వర్యం లో 6-12-2026 నాడు పిక్నిక్ నిర్వహించడానికి నిర్ణయించారు



11) గాజువాక శిష్టకరణ వెల్ఫేర్ అసోసియేషన్ REG - 354/99 వారి పిక్నిక్ అగనంపూడి వద్ద 15-11-2026 నిర్వహించడానికి నిర్ణయించారు

వీరందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.. విజయోస్తు

మిగిలిన శిష్ట కరణాల సంఘాలవారు తెలిపితే సమాచారం గురించి గ్రూప్ లలో పెట్టడం జరుగుతుంది..

- సదాశివుని లక్ష్మణరావు
విశాఖపట్నం
21-10-2026

కీర్తి కిరీటాలు

సోమసుందర రావు కృషి అభినందనీయం

42 సంవత్సరాల క్రితం స్థాపించబడిన ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ యొక్క ప్రస్తుత అధ్యక్షులు శ్రీకాకుళం కు చెందిన రిటైర్డ్ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగి, మన శిష్టకరణం ప్రముఖులు అయిన శ్రీ కళ్లేపల్లి సోమసుందర రావు గారు. వీరు సీనియర్ సిటిజన్ లకు, రిటైర్డ్ ఉద్యోగులకు చేస్తున్న సేవలు అమోఘం. అందరికీ చేదోడు వాదోడు గా ఉంటూ సలహాలు సూచనలు ఇస్తూ సాయం చేస్తూ ఉంటారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శ్రీ బలివాడ మల్లేశ్వర రావు గారి అడుగు జాడల్లో వారి విలువైన సలహాలతో రాష్ట్ర స్థాయి అసోసియేషన్ కి అధ్యక్షులు గా గా సేవలందించడానికి ముందుకు రావడం చక్కగా నిర్వర్తించడం అభినందనీయం.



డా. కృష్ణ కు అంతర్జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ శ్రేష్ఠతా పురస్కారం

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం (అక్టోబర్ 5, 2026) సందర్భంగా 'త్రేతయుగ ఫౌండేషన్' నుండి గుర్తింపును పొందడం పట్ల తాను ఎంతో వినమ్రతతో, కృతజ్ఞతాభావంతో ఉన్నానని డాక్టర్ నాగమంత్రి కృష్ణ పేర్కొన్నారు. ఈ గౌరవం విద్య, మనస్తత్వశాస్త్రం, విద్యార్థి సాధికారత మరియు సమాజ సేవ పట్ల తన నిబద్ధతను, కృతజ్ఞతతో మరియు నూతన అంకితభావంతో, కొనసాగించడానికి ఆయనకు స్ఫూర్తినిస్తుంది.





బ్రిక్స్ ఆఫ్రికా ఫెస్టివల్ 2026 లో పాల్గొనడానికి ఆహ్వానం



విశాఖపట్నం కు చెందిను, ఆంధ్రా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ అయిన శ్రీ మంత్రి మదన్ మోహన్ ని సౌత్ ఆఫ్రికా డర్బన్ లో జరగబోతున్న బ్రిక్స్ ఆఫ్రికా ఫెస్టివల్ 2026 లో పాల్గొనడానికి ఆహ్వానం అందింది. వీరికి అభినందనలు.

శ్రీ బివి రావు కు స్వచ్ఛ ఇండస్ట్రీస్ అవార్డు ప్రధానం



2-10-2026 నాడు విజయనగరం జిల్లా కలెక్టర్ ఆఫీస్ ప్రాంగణం లో గాంధీ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్రా వేడుకల్లో భాగంగా శ్రీ బలగ వెంకట రావు కి చెందిన సర్వజ్ఞ ఎనర్జీస్, బొబ్బిలి వారికి స్వచ్ఛ ఇండస్ట్రీస్ అవార్డును జిల్లా స్థాయిలో ప్రదానం చేశారు గౌరవ మంత్రివర్యులు శ్రీ కొండపల్లి శ్రీనివాసరావు. వీరికి అభినందనలు.

6వ హోమ్ ఎక్స్‌పో 2026 లో M/s BVR Pipes కు బెస్ట్ స్టాల్ అవార్డ్

24-10-2026 మరియు 25-10-2026 లలో విజయనగరం లో జరిగిన 6వ హోమ్ ఎక్స్ పో 2026 లో పార్టిసిపేట్ చేసి బెస్ట్ స్టాల్ అవార్డ్ ను స్వంతం చేసుకున్నారు పారిశ్రామికవేత్త శ్రీ బలగ వెంకటరావు గారు, ప్రొప్రైటర్ ఆఫ్ M/S B V R Pipes, Bobbili. వీరికి అభినందనలు తెలియజేద్దాం.



పౌరాణిక కళాకారులు ను సత్కరించిన సుధాకర్



పౌరాణిక నాటకం విజయనగరం జిల్లాలో బ్రతికి ఉందంటే దానికి కారణం హార్మోనిస్ట్ శ్రీ బలివాడ ప్రసాద్ గారు. విజయనగరం జిల్లాలో ఎంతోమంది కళాకారులు ను తయారు చేశారు వారు. కళా రంగానికి వారు చేసిన సేవ అనంతం. విజయనగరం కలెక్టర్ ఆఫీస్ జంక్షన్ కి సాయంత్రం వెళ్ళామంటే వారి ఆహ్లాదకరమైన హార్మోనియం సంగీతం చెవుల్కింపుగా వినిపిస్తూ వుంటుంది. నుమారు వెయ్యి మందికి పైగా పౌరాణిక కళాకారులు ను తయారు చేశారనుట అతిశయోక్తి కాదు. వారు మన శిష్టకరణం వారు కావడం నేను చాలా ఆనందిస్తాను. వారి ప్రక్కన వున్న హరిచంద్ర పాత్రధారి శ్రీ ఉరిటి సిద్ధార్థ. వారిలో ఉన్న కళామతల్లి కి కలాభివందనాలు అర్పిస్తూ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి వనం గుడివద్ద శ్రీ ప్రసాద్ గారికి సత్కరించి అభినందనలు తెలుపుతూ..

- సుధాకర్ వట్నాయిక్
రచయిత, దర్శకులు, రంగస్థల నటులు, గజపతినగరం.

శ్రీ నరేష్ కుమార్ కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం



24-10-2026 నాడు శ్రీకాకుళం లో జరిగిన అక్షర జ్ఞానజ్యోతి పత్రిక వార్షికోత్సవం కార్యక్రమంలో మన శిష్టకరణం విద్యావేత్త శ్రీ కొండవలస నరేష్ కుమార్ కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ప్రదానం చేశారు. వీరికి అభినందనలు.

మహారాష్ట్ర పాఠ్యపుస్తకాలలో వాసుదేవరావు గేయాలు



5-10-2026 నాటి ఆంధ్రప్రభ దినపత్రికలో 'మహారాష్ట్ర పాఠ్యపుస్తకాలలో వాసుదేవరావు గేయాలు' అనే వార్త పడింది. పూసపాటిరేగ మండలం తిప్పలవలస హై స్కూల్ లో ఉపాధ్యాయుడు గా పనిచేస్తున్న మన శిష్టకరణం కవి శ్రీ రావుపల్లి వాసుదేవరావు రచించిన బాల గేయాలు పచ్చదనం (4వ తరగతి) మొక్కతో చెలిమి (3వ తరగతి) పాఠ్య పుస్తకాలలో పాఠాలుగా చేర్చారు. వీరికి అభినందనలు.

సంపాదకీయం

ఎన్నికల వేళ – మన ఐక్యతే మన బలం!

అశేష శిష్టకరణం కుల బంధువులందరికీ 'లేఖ' మనఃపూర్వక నమస్సుమాంజలులు.

రాజకీయ చైతన్యం – సామాజిక ఐక్యత – సమాజ అభ్యున్నతే మన లక్ష్యం!

శిష్టకరణం జనాభా అత్యధికంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరోసారి స్థానిక సంస్థల ఎన్నికల సందడి ప్రారంభ.

రాబోయే మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్, మండల పరిషత్, జిల్లా పరిషత్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో మన శిష్టకరణం సమాజానికి చెందిన పలువురు వివిధ రాజకీయ పార్టీల తరపున పోటీకి సిద్ధమవుతుండటం హర్షణీయం.

గతంలో కంటే అధిక సంఖ్యలో మనవారు రాజకీయ రంగంలో ముందుకు రావడం గర్వకారణం. ఈ ఎన్నికలు మన సమాజ రాజకీయ చైతన్యానికి, భవిష్యత్తు నాయకత్వానికి, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రాతినిధ్యాన్ని పెంపొందించుకోవడానికి ఒక ముఖ్యమైన అవకాశం.

ప్రజాసేవకు ముందుకు వస్తున్న అభ్యర్థుల సేవాభావం, నాయకత్వ లక్షణాలు, ప్రజా సమస్యలపై అవగాహనను పరిశీలిస్తూ ప్రజాస్వామ్య ప్రక్రియలో మరుకుగా పాల్గొందాం.

మన ఐక్యతే మన బలం!

ఒకప్పుడు మన పూర్వీకులు పల్లెటూళ్లలో ఐకమత్యంతో జీవించేవారు. నేడు విద్య, ఉద్యోగాలు, వ్యాపారాల కోసం మనవారు దేశవిదేశాల్లో స్థిరపడి వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. ఇది గర్వకారణమే!

అయితే, వ్యక్తిగత అభివృద్ధితో పాటు మన సమాజం కూడా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి. అందుకు ఐక్యత, పరస్పర సహకారం, దూరదృష్టి అవసరం.

మనకు అనేక సంఘాలు, గ్రూపులు ఉన్నాయి. రాజకీయ అభిప్రాయాలు, పార్టీలు వేరైనా సమాజ అభ్యున్నతి విషయంలో మనమంతా ఒక్కటిగా ఉండాలి. వ్యక్తిగత విభేదాలు, అసూయలు, ఆధిపత్య ధోరణులను పక్కనపెట్టి సమర్థులైన నాయకులను ప్రోత్సహించాలి.

సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మండల పరిషత్ అధ్యక్షుడు, కార్పొరేటర్, మేయర్ నుంచి శాసనసభ, పార్లమెంటు స్థాయిల వరకు ప్రజాసేవ చేయగల నాయకులు మన సమాజం నుంచి ఎదిగేలా పెద్దలు మార్గదర్శకత్వం వహించాలి. యువతకు అవకాశాలు కల్పించాలి.

నాయకత్వం అంటే పదవులు అనుభవించడం కాదు... అందరినీ కలుపుకొని సమాజ అభ్యున్నతికి కృషి చేయడం!

మన సంఘాల పెద్దలు, విద్యావంతులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, యువత కలిసి విద్య, ఉపాధి, పేద కుటుంబాల సంక్షేమం, రాజకీయ చైతన్యంపై సమష్టిగా కృషి చేయాలి.

మన ఐక్యత ఎవరికీ వ్యతిరేకం కాదు... మన అభివృద్ధి కోసమే!

కార్తీక వనభోజనాలు – ఐక్యతకు మరో వేదిక!

నవంబర్ నెలలో జరిగే కార్తీక వనభోజనాలను మన సమాజ ఐక్యతకు వేదికలుగా మలచుకుందాం.

ఒకే పట్టణం లేదా జిల్లాలోని వివిధ శిష్టకరణం సంఘాలు వేర్వేరుగా కాకుండా ఉమ్మడిగా వనభోజనాలు నిర్వహిస్తే ఎంత బాగుంటుంది!

దీనివల్ల నిర్వహణ ఖర్చులు తగ్గడంతో పాటు కుటుంబాల మధ్య పరిచయాలు, బంధుత్వాలు, స్నేహసంబంధాలు బలపడతాయి. మన సమాజ ఉనికి, ఐక్యత, సంఘటిత శక్తి అందరికీ తెలుస్తాయి.

ఈ ఆలోచన నాకు చాలాకాలంగా ఉంది. కనీసం ఈ సంవత్సరమైనా అన్ని సంఘాలు కలిసి ఒకే వేదికపై కార్యక్రమం నిర్వహించే దిశగా ప్రయత్నించాలని కోరుతున్నాను.

సంఘాలు వేరైనా మన సమాజం ఒక్కటే! నాయకులు వేరైనా మన లక్ష్యం ఒక్కటే!

విశాఖపట్నంలో 'లేఖ' అవార్డుల వేడుక!

మన సమాజ సభ్యులందరూ ఆసక్తిగా ఎదురుచూసే 'లేఖ' వార్షిక అవార్డుల ప్రదానోత్సవాన్ని ఈసారి మన సమాజానికి గుండెకాయ వంటి విశాఖపట్నంలో నిర్వహించాలని నిర్ణయించిన విషయాన్ని సంతోషంగా తెలియజేస్తున్నాము.

వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రతిభావంతులను గౌరవించే ఈ కార్యక్రమం మన సమాజ ఐక్యతకు, సాంస్కృతిక అనుబంధాలకు వేదికగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాము.

చివరిగా...

మన సమాజ అభివృద్ధికి ఐక్యత, సమర్థ నాయకత్వం, యువత భాగస్వామ్యం ఎంతో అవసరం.

రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక ఐక్యత, ఆర్థిక అభివృద్ధి, విద్యా ప్రగతి – ఇవే మన భవిష్యత్తుకు పునాదులు!

ప్రజాసేవ లక్ష్యంగా ఎన్నికల బరిలో నిలుస్తున్న శిష్టకరణం సమాజ అభ్యర్థులందరికీ 'లేఖ' తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు.

మన ఐక్యతే మన బలం!

మన రాజకీయ చైతన్యమే మన భవిష్యత్తు!

జై శిష్టకరణం! జై జై శిష్టకరణం

"సర్వే శిష్టకరణ జనాః సుఖినో భవంతు";

- జన్నుమహంతి వెంకటు చంద్రబాబు
ప్రధాన సంపాదకులు

ముఖాముఖీ

సమాజం కోసం కలలు కనండి

వ్యవస్థాపకత లేదా ఉపాధి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం కోసం విద్యా వ్యవస్థను పరిశ్రమ అవసరాలతో అనుసంధానించాలనే తపనతో ఉన్న ఒక దార్శనికుడిని లేఖ ఇవ్వుడు పరిచయం చేస్తున్నారు. ఆయనకు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నిర్వహణపై పట్టు, విస్తారమైన పారిశ్రామిక అనుభవం ఉన్నాయి. ఆయన ప్రకారం, నిన్నటి అభ్యాన వద్ధతులతో విద్యా భవిష్యత్తును నిర్మించలేము. అంతర్జాతీయ వేదికపై నిలదొక్కుకోవాలంటే, విద్యారంగంలో ఏఐ, రోబోటిక్స్, ఏఆర్/వీఆర్, ఐఓటీ, డ్రోన్ టెక్నాలజీ మరియు డిజిటల్ ప్యాబ్రికేషన్ వంటి సాంకేతిక పరిజ్ఞానాల కోక్యం నేటి అవసరం. భత్తీస్‌గఢ్ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ విష్ణు దేవ్ సాయి జీతో ఈ మాటలు పలికిన వరభుమహంతి శైలేంద్ర రావును ఇవ్వుడు కలుసుకుందాం.



మీ విద్య మరియు వృత్తి వ్యవసానం గురించి మాతో వంచుకోండి.

నేను బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్ (B.E.) మరియు మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (MBA) పూర్తి చేశాను. నా వృత్తిపరమైన ప్రయాణాన్ని TCS మరియు Aptech వంటి సంస్థలతో ప్రారంభించాను; అక్కడ నాకు విలువైన పరిశ్రమ అనుభవం మరియు వృత్తిపరమైన పరిజ్ఞానం లభించాయి..

మీరు పారిశ్రామికవేత్తగా మారడానికి కారణం ఏమిటి?

సాంకేతిక పరిజ్ఞానం మరియు వ్యాపార విద్యల కలయిక, సాంకేతికత, నిర్వహణ మరియు వ్యవస్థాపకతపై నాకు విస్తృత దృక్పథాన్ని పెంపొందించుకోవడానికి సహాయపడింది. ఇది విశ్లేషణాత్మక ఆలోచన మరియు ఆచరణాత్మక, వ్యాపార దృక్పథంతో సవాళ్లను ఎదుర్కోవడానికి కూడా నాకు వీలు కల్పించింది. నా సాంకేతిక అనుభవం మరియు ఆసక్తులు సాంకేతికత ఆధారిత ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకత వైపు పరిణామం చెందాయి.

సాంప్రదాయ వృత్తి జీవితం నుండి వ్యవస్థాపకత వైపు మారాలనే నిర్ణయం తీసుకోవడం నా జీవితంలోని అత్యంత ముఖ్యమైన మలుపులలో ఒకటి. నా కార్పొరేట్ అనుభవం ఒక బలమైన పునాదిని అందించినప్పటికీ, నేను ఒక స్వతంత్ర దృక్పథాన్ని అనుసరించి, నా స్వంతంగా అర్థవంతమైన దాన్ని నిర్మించాలనుకున్నాను.

మీ కొత్త వెంచర్ గురించి మాకు చెవుండి.

ఆవిష్కరణల పట్ల నాకున్న ఆసక్తి, మరియు శాశ్వత ప్రభావాన్ని సృష్టించగల అవకాశం నన్ను అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలలోకి ప్రవేశించేలా చేశాయి. దీర్ఘకాలిక లక్ష్యాల దిశగా అనుగుణంగా మారడం మరియు నిరంతరం నేర్చుకోవడం యొక్క ముఖ్యతను వ్యవస్థాపకత నాకు నేర్పింది. పనిచేస్తూ, లెక్కించి రిస్కులు తీసుకోవడం, పరిస్థితులకు మారడం, మరియు నిరంతరం నేర్చుకోవడం యొక్క ప్రాముఖ్యతను వ్యవస్థాపకత నాకు నేర్పింది.

ప్రస్తుతం నేను ఎలక్ట్రిక్ వాహనాలు (EVలు), బ్యాటరీ టెక్నాలజీ, రోబోటిక్స్ మరియు అభ్యాసం మరియు శ్రామిక శక్తి సంసిద్ధతకు అవకాశాలను కల్పించడం ద్వారా సైద్ధాంతిక పరిజ్ఞానానికి, ఆచరణాత్మక పారిశ్రామిక అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చాలన్నది నా దార్శనికత.అధునాతన నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించి "సైరేబ్రిక్స్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్"ను నిర్మిస్తున్నాను. ఈ సంస్థ ద్వారా, టెక్నాలజీ అభివృద్ధి, ఆచరణాత్మక పారిశ్రామిక అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చాలన్నది నా దార్శనికత.

వ్యాపారంలో విజయాన్ని మీరు ఎలా చూస్తారు?

నా దృష్టిలో, వ్యాపారంలో విజయం అంటే కేవలం వృత్తిపరమైన హోదాలు లేదా ఆర్థిక వృద్ధి మాత్రమే కాదు. ఆలోచనలను ఆచరణాత్మక పరిష్కారాలుగా మార్చడం, సుస్థిరమైన కార్యక్రమాలను నిర్మించడం, మరియు వ్యక్తులకు, సమాజానికి మేలు చేసే అవకాశాలను సృష్టించడంలోనే అసలైన విజయం ఉంది. 'సైరేబ్రిక్స్' వృద్ధిని నేను ఒక నిరంతర ప్రయాణంగా భావిస్తాను; ఇంకా సాధించాల్సిన మైలురాళ్లు ఎన్నో ఉన్నాయి.

మీ లక్ష్యాల సాధనలో మీకు స్ఫూర్తినిచ్చే వ్యక్తులు ఎవరు?

నా ప్రయాణంలో నా కుటుంబం నాకు అత్యంత బలమైన మద్దతుగా నిలిచింది. నా భార్య, డి. శిల్పా, నాకు ఎంతో విలువైన మద్దతును, ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. నా కుటుంబమే నా అతిపెద్ద బలం; వారి ప్రోత్సాహం నాకు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది, ముఖ్యంగా కష్టకాలంలో నా లక్ష్యాల వైపు ముందుకు సాగేలా నన్ను ప్రేరేపించింది.

తండ్రి	:	పరభుమహంతి రామ్ మోహన్ రావు
తల్లి	:	త్రివేణి రావు
భార్య	:	డి. శిల్పా
స్వస్థలం	:	రాయ్‌పూర్, భత్తీస్‌గఢ
ప్రస్తుత నివాసం	:	(NCR) ఢిల్లీ

మన సమాజానికి మీ సందేశం ఏమిటి?

సమాజానికి నా సందేశం చాలా సరళమైనది: మన జ్ఞానాన్ని పంచుకోవడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, మరియు రాబోయే తరాన్ని ఉన్నత శిఖరాలను చేరుకునేలా శక్తివంతం చేయడం ద్వారా మనం మరింత బలమైన సమాజాన్ని నిర్మిద్దాం. మన పెద్దలు తమ అనుభవాన్ని, జ్ఞానాన్ని, మరియు మార్గదర్శకత్వాన్ని యువ సభ్యులతో పంచుకోవాలని నేను ప్రోత్సహిస్తున్నాను. అదే సమయంలో, యువత పెద్ద కలలు కనాలని, సంబంధిత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ఆవిష్కరణలను స్వీకరించాలని, మరియు వ్యవస్థాపకతతో సహా కొత్త మార్గాలను అన్వేషించడానికి సుముఖంగా ఉండాలని నేను కోరుతున్నాను.

లేఖపై మీ అభిప్రాయాలను తెలియజేయండి.

వృత్తిపరమైన నెట్‌వర్కింగ్, కెరీర్ మార్గదర్శనం, వ్యవస్థాపకత మరియు జ్ఞాన భాగస్వామ్యం కోసం ఈ వేదికలు మరింత బలమైన మాధ్యమాలుగా మారగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని నేను నమ్ముతున్నాను. సమాజ సభ్యుల విజయాలను ప్రదర్శించడం, అభివృద్ధి చెందుతున్న అవకాశాలను వెలుగులోకి తీసుకురావడం, మరియు అనుభవజ్ఞులైన నిపుణులు, యువ ఆశావంతుల మధ్య పరస్పర సంభాషణను ప్రోత్సహించడం ద్వారా అర్థవంతమైన విలువను సృష్టించవచ్చు. మన సమాజం కోసం ఈ దిశగా శిష్టకరణం ఇక్యవేదిక మరియు లేఖ అవసరమైన వేదికను నిర్మించగలవు.

భవిష్యత్తులోని సంతోషకరమైన రోజుల కోసం మనల్ని సిద్ధం చేయాలనే గొప్ప ఉత్సాహంతో ఉన్న ఒక యువ నిపుణుడు మన ప్రశంసలకు అర్హుడు. SKIV మరియు లేఖపై ఆయన మాటలు మొత్తం భుందాన్ని కొత్త శిఖరాలకు నడిపిస్తున్నాయి. ఆయన సతీమణి, డి. శిల్పా గారు, లేఖకు డివ్యాటి వబ్లిషరిగా తన విలువైన సమయాన్ని వెచ్చిస్తున్నారు మరియు ఆమె తన జీవిత భాగస్వామి నుండే శక్తిని పొందుతారని ప్రత్యేకంగా చెవునవసరం లేదు. ఆయన కలలను సాకారం చేసుకోవడానికి మా శుభాకాంక్షలు.

--జె.వి. చంద్రబాబు ఇంటర్వ్యూ చేశారు
--మంత్రి నరసింహారావు సంకలనం చేశారు

ఆలంబన క్షేత్రం

డా. సుచిత్ర బాలకృష్ణకు సత్కారం

ప్రజ్వల్ వాణి వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు మరియు అధ్యక్షురాలైన డాక్టర్ సుచిత్ర బాలకృష్ణ కి ఇది ఒక గర్వించదగిన మరియు సంతోషకరమైన క్షణం.

"రాంపచోడవరంలో జరిగిన అంతర్జాతీయ సంకేత భాషా దినోత్సవ వేడుకల సందర్భంగా, నా సంకేత భాషా అనువాదకురాలి సేవలకు గుర్తింపుగా పోలవరం జిల్లా కలెక్టర్ శ్రీ కె. దినేష్ కుమార్ గారు నన్ను సత్కరించారని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. సంకేత భాష కేవలం చేతి సంజ్ఞల భాష మాత్రమే కాదు; ఇది క్షణాల్లో భావోద్వేగాలను, అనుభూతులను మరియు లెక్కలేనన్ని పదాలను వ్యక్తపరచడానికి ఒక అందమైన మార్గం.. మన బధిర మరియు దివ్యాంగ సమాజం కోసం సంకేత భాషా భావప్రసారాన్ని ప్రోత్సహించడం మరియు అభివృద్ధి చేయడం నా కల.

ప్రజ్వల్ వాణి వెల్ఫేర్ ట్రస్ట్‌తో చేతులు కలపండి!

మీ పేరు మీద ఒక సంకేత భాషా అవగాహన కార్యక్రమాన్ని దత్తత తీసుకుని, మరింత మంది పాఠశాల విద్యార్థులకు సంకేత భాషను నేర్పించడంలో మాకు సహాయపడాలని, మా లక్ష్యానికి మద్దతివ్వాలని మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మీ మద్దతు అవగాహనను సృష్టించగలదు, భావప్రసార అవరోధాలను తొలగించగలదు మరియు సమ్మిళిత సమాజాన్ని నిర్మించగలదు. ముందుకు రండి, మా లక్ష్యానికి మద్దతు ఇవ్వండి మరియు ఈ అర్థవంతమైన మార్పులో భాగం కండి! "

అని డాక్టర్ సుచిత్ర బాలకృష్ణ తెలిపారు .



విక‌లాంగుల ఆశ్రమం కు నిత్యావసర సరుకుల పంపిణి

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో గల ఇంటిగ్రేటెడ్ మానసిక వికలాంగుల పిల్లల ఆశ్రమం మరియు పాఠశాల నిర్వాహకులు నేతృత్వంలో పిల్లలు ఆకలి తీర్చడానికి మనం చేస్తున్న ప్రయత్నంలో భాగంగా ఈ రోజు మాతృభూమి సేవా సంఘం మరియు VTC హెల్పింగ్ హాండ్స్ కలిపి 5బస్తాలు బియ్యం, 15 kg లు ఆయిల్ డబ్బా, 5 kg లు కందిపప్పు, 5kg లు గోధుమ పిండి, మంగా సూరిబాబుగారు సహకారంతో 5 kg లు చింతపండు ఇవ్వడం జరిగింది,

ముఖ్యంగా మాతృభూమి సేవా సంఘం వ్యవస్థాపక కార్యదర్శి ఇపులవలస గోపాలరావు సహాయ సహకారాలు తో ప్రతి నెలా ఈ కార్యక్రమం కొనసాగుతుంది.

మాతృభూమి సేవా సంఘం వ్యవస్థాపకులు శ్రీ ఇపులవలస గోపాలరావు విశాఖపట్నం జిల్లా కార్యదర్శి శ్రీ L.V. రమణ మూర్తి(ఉమ), శ్రీ జగన్మోహన్ త్రినాథ్ పట్నాయక్, శ్రీనీలకంఠ ప్రసాద్ పట్నాయక్ పాల్గొన్నారు.



శిష్టకరణం లిఫ్టింగ్ హాండ్స్ 25 వ ఈవెంట్ ముగింపు



10/10/2026న, శిష్టకరణం లిఫ్టింగ్ హ్యాండ్ వాట్సాప్ గ్రూపు ద్వారా జరిగే 25 ఈవెంట్ ను విశాఖపట్నంలో, మధురవాడలో, స్వతంత్ర నగర్ లో నివాసం ఉంటున్న క్యాన్సర్ వ్యాధిగ్రస్తులైన పట్నాయకుని గుప్తా వెంకటరమణ గారికి లిఫ్టింగ్ హ్యాండ్ తరపునుంచి, గ్రూపులో 45 మంది సభ్యులు మరియు గ్రూపులో కాని సభ్యులు ముగ్గురు నుంచి మొత్తం 48 మంది నుంచి కలెక్షన్ అయిన అమౌంట్ 36,500/- ను గ్రూప్ అడ్మిన్ అయిన త్యాడ ప్రసాద్ పట్నాయక్ మరియు కూర్మన్నపాలెం శిష్టకరణ సంఘ అధ్యక్షులు పి.వి.వి.ఎన్ మూర్తి గారు మరియు మహిళా విభాగం అధ్యక్షురాలు ఎస్.వరలక్ష్మి గారు మరియు ఎస్. శైలజ గారి సమక్షంలో వెంకటరమణ గారికి అమౌంట్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా, వెంకటరమణ గారి కుటుంబం లిఫ్టింగ్ హ్యాండ్ గ్రూపులో ఎవరైతే ఆర్థికంగా సహాయం చేసారో ఆ సభ్యులందరికీ మరియు అడ్మిన్స్ కి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఆర్థికంగా సహాయం చేసిన సభ్యులకు అడ్మిన్స్ తరపున, పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఇంతటితో 25 ఈవెంట్ ముగించడం జరిగింది.

గాజువాక శిష్టకరణ కమ్యూనిటీ వేల్ఫేర్ అసోసియేషన్ ఆర్థిక సహాయం



కరకవలస చంద్రమౌళి కుటుంబానికి గాజువాక శిష్టకరణ కమ్యూనిటీ వేల్ఫేర్ అసోసియేషన్ ఆర్థిక సహాయం.

జీవిత మానసిక, శారీరక వైకల్యం మరియు కేథ్రిక్ సంబంధిత వ్యాధులతో పాటుశీతల ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న మృతి చెందిన కరకవలస చంద్రమౌళి కుటుంబానికి గాజువాక శిష్టకరణ కమ్యూనిటీ వేల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు వారి స్వగ్రామంలో పరామర్శించారు.

మృతుని తల్లిని, శారీరక వైకల్యంతో బాధపడుతున్న ఆమె కుమార్తెను కలిసి కార్యవర్గసభ్యులు ప్రగాఢ సానుభూతిని తెలిపి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సంఘం తరపున ఉడతా భక్తిగా రూ. 10,000లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో తమకు తోడుగా నిలిచిన అసోసియేషన్ కార్యవర్గానికి కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంయు ఆద్యక్ష, కార్యదర్శులు సర్వ శ్రీ నాగుమంత్రి వెంకటేశ్వరరావు, బానంగి తిరుపతిరావులతో పాటు కరకవలస గోప్రసాదరావు, మణిపాత్రుని సత్యనారాయణ, బలివాడ సత్యరావు, గర్భాం విజయలక్ష్మి, ప్రతాపరావు శ్రీనివాసరావు, రేగులవలస శ్రీనివాసరావు, బానంగి బాలమోహన్, కరకవలస ప్రసాదరావు, ఎం. సుబ్రమణ్యప్రసాద్, కె.వి.డి. ప్రసాద్, చినగుడం వెంకటరమణ, బెహరా విజయ, కరకవలస శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఆలంబన క్షేత్రం

సుధారాణి మెమోరియల్ ట్రస్టు చే అన్నదానం



విజయనగరం లో సుధారాణి మెమోరియల్ ట్రస్టు కార్యదర్శి శ్రీ ఎంపీ ఉపేంద్ర జన్మదినం సందర్భంగా పట్టణంలో గల బృందావనపార్టుమెంట్స్ వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు ఎంపి గౌరీశ్వర రావు మాట్లాడుతూ తన కుమారుడు జన్మదిన సందర్భంగా నిరుపేదల కోసం అన్నదాన కార్యక్రమం ఆనందంగా ఉందన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా పుట్టినరోజులు కాకుండా వివిధ సమయాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు ఇప్పటికే పట్టణంలో అనేక సేవాకార్యక్రమాలు ట్రస్ట్ ఆధ్వర్యంలోని నిర్వహించామన్నారు . పేదలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి శ్రీమతి ఎంపీ శిరీష తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం సేవా సంస్థ కార్యక్రమం



ది 02/10/26 శుక్రవారం, జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా, కృష్ణాజిల్లా పెడన పట్టణం రెండవ వార్డు చేనేత కార్మికులు పెద్దలు పేరక తాతారావు 77 గారు అనేక ఒడిదుడుకులు ఎదుర్కుని శాంతి సహనంతో జీవనం సాగిస్తున్న వృద్ధునికి గాంధీ జయంతి సందర్భంగా వారిని దుశ్శాలువతో సత్కరించి మేమున్నాం సేవా సంస్థ తరపున 3000/- నగదు మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.

బాధ్యత గల పౌరులుగా ఆ జాతిపిత మహాత్మా గాంధీకి నివాళితో కృతజ్ఞతగా వృద్ధునికి సేవ చేయడం బృహత్తర కార్యక్రమం అని స్థానిక ప్రజలు సంఘ సంస్కర్తలు కొనియాడారు.

ఆపదలో తోడూ గా... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం సంక్షేమ సంఘ బృందం

విశాఖపట్నం నగర పరిధిలోని కంచరపాలెంలో నివాసముంటున్న శ్రీమతి కరకవలస రామ దేవి గారి కుమారుడు కరకవలస చంద్రమౌళి ఇటీవల మరణించడం జరిగింది. చంద్రమౌళి 100% వికలాంగత్వంతో బాధపడుతూ, తల్లి పై ఆధారపడుతూ జీవిస్తుండగా, ఇటీవల తీవ్ర అనారోగ్యంతో విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి లో వైద్యం కొరకు చేరడం జరిగింది. దురదృష్టవశాత్తు ఆస్పత్రిలోనే చంద్రమౌళి మరణించడం జరిగింది. ఎటువంటి ఆసరాలేనీ, మృతుని తల్లిగారు కరకవలస రమాదేవి గారు ఏం చేయాలో తెలియని సమయంలో, సంఘ సభ్యులు శ్రీమతి చక్రధర మహంతి కవిత గని సంప్రదించగా, ఆవిడ చొరవతో ఆస్పత్రి సిబ్బంది అంబులెన్స్ లో మృదేహాన్ని స్వగృహం వద్దకు తీసుకురావడం జరిగింది. మన సంఘ ఉపాధ్యక్షులు శ్రీ బలివాడ సత్య రావు గారి సహకారంతో అంత్యక్రియలు పూర్తి చేయడం జరిగింది.

శ్రీమతి కరకవలస రామ దేవి గారి భర్త కరోనా సమయంలో మరణించగా, వారి కుమార్తె కూడా 100% వికలాంగత్వంతో బాధపడుతున్నారు. మరోపక్క ఇప్పుడు మరణించిన ఈ అబ్బాయి చంద్రమౌళి ఇన్నాళ్లు మంచానికే పరిమితం అయితే, ఒక్కరే తన ఇద్దరు బిడ్డలను కంటికి రెప్పలా సేవ చేసుకుంటూ వస్తున్నారు.

విషయం తెలుసుకున్న రాష్ట్ర శిష్ట కరణం సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ అక్కుమహంతి రాజా వారిని పరామర్శించడం జరిగింది . అక్కుమహంతి రాజా ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం తరపున శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకూర్మం లో ఆర్థిక సహాయాన్ని అందివ్వడం జరిగింది.

బుద్ధవనం అపార్ట్మెంట్ లో ఉచిత వైద్య శిబిరం

విజయనగరం గుంటూరు వారి వీధి 16వ డివిజన్లో ఉన్న బుద్ధవనం అపార్ట్మెంట్ అవరణలో తిరుమల మెడికల్ హాస్పిటల్ వారిచే శిష్టకరణం జిల్లా అధ్యక్షులు, అపార్ట్మెంట అధ్యక్షులు శ్రీ ఎంపీజీ గౌరీశ్వరరావు. ఈ శిబిరాన్ని నేత్రశిఖరలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

అపార్ట్మెంట్ వాసులతో పాటు స్థానికులు వైద్యశిబిరంలో పాల్గొని ఉచితంగా పరీక్షలు,చేయించుకున్నారు. పాస్పోర్ట్, రాండం ముగర్ టెస్ట్, బిపి, ఈ సి జి పరీక్షలు నిర్వహించారు.

ఈ సందర్భంగా సంస్థం అధ్యక్షులు శ్రీ ఏం . పై . జి గౌరీశ్వరరావు ఈ శిబిరాన్ని మాట్లాడుతూ గత పదేళ్లుగా నిరాటంకంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. సుమారు 120 మంది వరకు పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు.



అరికతోట కనకరాజు విరాళాలు

1)నైరా వ్యవసాయ కళాశాల విశ్రాంత ఆచార్యులు డాక్టర్ అరికతోట కనకరాజు మరియు ఉమ దంపతులు, శ్రీకాకుళం జిల్లా పోదూరు మండలం కింతలి గ్రామంలోని ఆలయ కమిటీకి రూ. 5,000 విరాళంగా అందించారు. ఈ గ్రామంలో శ్రీ కనకమహాలక్ష్మి, సంతోషిమాత, సరస్వతీ దేవి, గణపతి మరియు సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాల ప్రతిష్ఠతో కూడిన ఆలయ సముదాయ నిర్మాణానికి ఈ మొత్తాన్ని అందజేశారు. విద్య, వైద్యం, అనాథశ్రమాలు,



వృద్ధాశ్రమాలు, వస్త్రదానం వంటి సేవా కార్యక్రమాలతో పాటు, ఆలయాలకు విరాళాలు అందించడం నా భక్తిలో ఒక భాగం. ఈ విరాళాన్ని నా తల్లిదండ్రుల పేరిట ఉన్న 'కుర్మన్న & పొలమ్మ ఛారిటబుల్ ట్రస్ట్' తరపున సమర్పిస్తున్నాను. ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి కావాలని నేను ప్రార్థిస్తున్నాను, అను ఆయన అన్నారు.

ఆలంబన క్షేత్రం

పుట్టిన రోజు సందర్భముగా అన్నదానం

శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ జన్మదినం సందర్భంగా, విశాఖపట్నం లో రైల్వే హాస్పిటల్ ఎదురుగా రోడ్డు ప్రక్కన, అన్నార్తులైన సోదరులను కలవడం లో కొంత సమయం గడపడం జరిగింది.



ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం

విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 59వ వార్డుకు చెందిన శ్రీ కి.శే. భోగిల మురళి కృష్ణ ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. రాష్ట్ర శిష్టకరణం సంఘం అధ్యక్షులు శ్రీ అక్కుమహంతి రాజా గారి సూచనతో వారి కుటుంబ పరిస్థితిని పరిశీలించిన రాష్ట్ర శిష్టకరణ సంఘం మరియు విశాఖ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నాయకురాలు శ్రీమతి చక్రధర మహంతి కవిత గారు స్థానిక MLA శ్రీ గణబాబు గారి దృష్టికి తీసుకువచ్చి; ముఖ్యమంత్రి సహాయనిధికి సిఫారసు చేయించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయగా, వారి కుటుంబ సభ్యులకు గౌ.MLA శ్రీ గణబాబు గారు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.



Free Medicines by courier for 100 days

SOLEN PHARMACEUTICALS

Enriching lives.....

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- Medicines are WHO-GMP Certified.
- Take your Doctor's approval.
- For Sistakaranam Families.
- Your details will be kept confidential.

CONTACT: 8074800939

శ్రీ భాసురి వెంకటరావు సేవా సంఘము ఈవెంట్ నం. 27



కీర్తిశేషులు శ్రీ భాసురి వెంకటరావు గారి పేరున పెట్టిన సేవా సంఘము ఈవెంట్ నం. 27 అప్పటి వరకు దాతల ద్వారా సేకరించిన మొత్తం అనగా రు. 43,000.00 అన్నవరం లో జరిగే శిష్ట కరణ నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీకాకుళం వాస్తవ్యులు శ్రీ వాడాడ వైకుంఠరావు గారి అమ్మాయి చాందిని పెళ్ళికి వెళ్ళి ఆ నూతన దంపతులను ఆశ్వీరదించి చెక్ రూపములో అమ్మాయి తల్లిదండ్రులకు అందజేయడమైనది. వారు దాతలు చేసిన సహాయానికి ఆనంద భాష్పాలతో కన్నీటి పర్యంతము అయి అందరికి పేరు పేరునా కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేస్తూ మరియు శిష్ట కరణ చేయూత నుంచి కూడా రు. 22,000.00 లు సహాయం చేసిన శిష్ట చేయూత గ్రూప్ దాతలకు కూడా ధన్యవాదములు తెలియజేశారు.



భాసురి శ్రీనివాసరావు

మ్యారేజ్ బ్యూరో, యల్ ఐ సి ఏజెంట్, రియల్ ఎస్టేట్ మరియు నిరుపేద కుటుంబాలకు అనేక విధాలుగా ఆదుకునే ఉద్దేశంతో నాన్నగారు పేరున పెట్టిన భాసురి వెంకటరావు (లేట్) సేవా సంఘం వ్యవస్థాపక కార్యదర్శి...

Phone no. 9100867857/6304359687

MARRIAGE BUREAU | LIC | REAL ESTATE

(వైజాగ్, విజయనగరం, శ్రీకాకుళం)

ఎ.ఐ.ఎస్.కె.ఎ

AISKA శతాబ్ది ఉత్సవ ప్రకటన

ప్రత్యేక ఆహ్వానం

తేదీ :16 10 2026

గౌరవనీయులైన అఖిలభారత శిష్టకరణం సంఘం (AISKA) ప్రముఖ నాయకులకు హృదయపూర్వక శుభోదయం.

అఖిలభారత శిష్టకరణం సంఘం (AISKA) జాతీయస్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా, ఘనంగా నిర్వహించ తలపెట్టిన శతాబ్ది ఉత్సవ ముగింపు మహోత్సవం (1925-2025).

గత వందేళ్లుగా వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన మహనీయులకు ఘన సన్మాన సత్కారాలు మరియు అనేక వినూత్న, సాంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా వేడుకలు.

జాతీయస్థాయి వివాహ వేదిక.

పై మూడు చారిత్రాత్మక, ప్రతిష్టాత్మక కార్యక్రమములు ఏకకాలంలో అత్యంత వైభవంగా నిర్వహించబడుచున్న శుభ సందర్భంగా, గౌరవ AISKA సభ్యులందరూ కుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో కలిసి అత్యధిక సంఖ్యలో విచ్చేసి, ఈ మహోత్సవాన్ని జయప్రదం చేయవలసిందిగా హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాము.

తేదీ: డిసెంబర్ 6, 2026 ఆదివారం

వేదిక: హైదరాబాద్

మన శిష్టకరణం సమాజ ఔన్నత్యాన్ని, అఖిలభారత స్థాయిలో మన ప్రతిష్టను, గౌరవాన్ని చాటిచెప్పే ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని మనమందరం ఏకమై, గౌరవప్రదంగా, విజయవంతంగా నిర్వహించుకుందాం.

తమ అమూల్యమైన రాకతో ఈ శతాబ్ది వేడుకకు వన్నెతెచ్చి, జయప్రదం చేయగలరని ఆశిస్తూ, ఎదురుచూస్తూ...

భవదీయులు,

డి.వి. కృష్ణారావు శిష్టకరణం

అధ్యక్షులు





AISKA చే సన్మాన కార్యక్రమం

ఆల్ ఇండియా శిష్టకరణం అసోసియేషన్ (AISKA) (1925-2025) శతాబ్ది ముగింపు ఉత్సవాల సందర్భంగా, గత వంద సంవత్సరాలలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన లేదా విశేష కృషి సాధించిన మన ముఖ్యమైన శిష్టకరణం ప్రముఖులను హైదరాబాదులో జాతీయ వేదికపై సత్కరించాలని నిర్ణయించడం జరిగింది.

ఈ సత్కారం కోసం మీ మరియు మీ దగ్గరి బంధు ప్రముఖుల వివరాలను క్రింది AISKA కోర్ కమిటీ సభ్యులలో ఎవరికైనా పంపవలసిందిగా కోరుతున్నాము.

పంపవలసిన వివరాలు:

1. పూర్తి పేరు:
2. తండ్రి పేరు:
3. ప్రస్తుత నివాసం:
4. వృత్తి / విశిష్ట సేవలు:
5. ఫోన్ నంబర్:
6. ఇటీవలి ఫోటో

మరిన్ని వివరాలకు సంప్రదించండి:

శ్రీ చెదరి ప్రసాద్ - 94825 49472
శ్రీ బర్లి విజయ్ కుమార్ - 99890 11577
శ్రీ డి.వి.ఆర్. మూర్తి - 99496 24506
ఇమెయిల్: aiskasatabdhi@gmail.com

_చివరి తేదీ: అక్టోబర్ 31st, 2026

మన శిష్టకరణం సమాజంలో గత 100 సంవత్సరాల చరిత్రలో ఇది ప్రప్రదంగా నిర్వహిస్తున్నందున, AISKA త్వరలో నిర్వహించబోయే "జాతీయ వేదిక" పై గౌరవ సత్కారం పొందే ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము.

ఇట్లు,

డి.వి. కృష్ణారావు శిష్టకరణం
అధ్యక్షులు, AISKA



తెలంగాణ

AISKA మరియు SWA, హైదరాబాద్ మెగా వివాహ పరిచయ వేదిక

AISKA మరియు శిష్ట కరణం వెల్ఫేర్ అసోసియేషన్ (SWA) హైదరాబాద్ వారు త్వరలో హైదరాబాద్ లో మెగా శిష్టకరణ వివాహ పరిచయ వేదిక నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఆ కార్యక్రమం లో వధూవరుల వివరాలతో బుక్ రిలీజ్ చేస్తారు. ఆ బుక్ లో మీ అబ్బాయి అమ్మాయి వివరాలు వేయాలంటే మీరు వివరాలను వాట్సాప్ నెంబర్ 9704088781 కి వారిచ్చిన ఫార్మాట్ లో త్వరగా పంపండి..

ఇమెయిల్ కు అయినా పంపవచ్చు..

swavivahavedika@gmail.com కు పంపండి.

ఇతర వివరాలకు శ్రీ డబ్బీరు వెంకటకృష్ణారావు గారిని 8247657735 లో సంప్రదించండి.



కుడో (Kudo) – మన సమాజానికి అవకాశాలు

సంఘంగా మన భవిష్యత్ లక్ష్యం



తెలంగాణకు మరిన్ని పతకాలు సాధించడం SWA భవిష్యత్ లక్ష్యం. ఇందులో మన సంఘంలోని ప్రతి సభ్యుడికీ ఒక పాత్ర ఉంది. కుడో తెలంగాణ ట్రెజరర్ శ్రీ ఎం. శ్రీనివాసరావు రాష్ట్ర కుడో క్రీడాకారులకు ఒక బంగారు అవకాశాన్ని అందించారు. సభ్యులు దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము.

బంగారు అవకాశం

కుడో జపాన్‌కు చెందిన హైబ్రిడ్ యుద్ధకళ; హెడ్‌గేర్, గ్లౌజులతో ఆడతారు. ఇది కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ గుర్తించిన క్రీడ.


CITY CLIPS

Samhitha for Eurasian kudo event

Hyderabad's Madabhusanam Lakshmi Samhitha has been selected for the Eurasian Kudo Championship, scheduled to be held in Georgia from June 24 to 28. Samhitha will compete in the Girls Under 14 category. The Indian Kudo team will be led by head coach Vispy Kharadi. Kudo is a Japanese hybrid martial art practised with headgear and gloves. It features stand-up striking, with throwing and grappling techniques being also allowed in the competition, including restraint, locks and chokeholds. The sport is recognised by the Ministry of Youth Affairs and Sports, Government of India. Kudo Association of Telangana president Aniket Tipnis, general secretary Pavan Kumar Sharma and M. Srinivasa Rao extended their congratulations and best wishes to Samhitha, the only player from Hyderabad to feature in the championship.

Samhitha

తెలంగాణ యువ క్రీడాకారులు ఇప్పటికే తమదైన ముద్ర వేస్తున్నారు. ఈ ఏడాది ఆరంభంలో హైదరాబాద్‌కు చెందిన మాదభూషణం లక్ష్మి సమిత జార్జియాలో జరిగే యురేషియన్ కుడో ఛాంపియన్‌షిప్‌కు బాలికల అండర్-14 విభాగంలో ఎంపికయ్యింది.

సభ్యులకు పిలుపు

శిక్షణ, క్రమశిక్షణ, కుటుంబాలు, నిర్వాహకుల మద్దతుతో మన పిల్లలు మరింత మంది సమిత బాటలో నడిచి రాష్ట్రానికి పతకాలు సాధించవచ్చు.

కుడో తరగతులు హైదరాబాద్, తెలంగాణ అంతటా మన సంఘం ప్రాంతాల్లో ప్రారంభమవుతాయి. వివరాలను మీకు తెలియజేస్తాము. రాబోయే నెలల్లో కుడో గురించి మరింత సమాచారం పోస్ట్ చేస్తాము.

కుడో ఎందుకు?

కుడో అంటే "భూమి చేతుల మార్గం". ఇది జపాన్‌లో పుట్టిన ఫుల్-కాంటాక్ట్ క్రీడ. కరాటే, జూడో, బాక్సింగ్, కిక్‌బాక్సింగ్, రెజ్లింగ్ పద్ధతుల మేళవింపు; రక్షణ హెడ్‌గేర్‌తో సురక్షితంగా సాధన చేస్తారు.

ఫిట్‌నెస్: బలం, సహనశక్తి, సరళత, చురుకుదనం పెరుగుతాయి.

క్రమశిక్షణ: ఏకాగ్రత, ఆత్మనియంత్రణ, ఇతరులపట్ల గౌరవం అలవడతాయి.

ఆత్మరక్షణ: యువ విద్యార్థులకు ఉపయోగపడే ఆచరణాత్మక జీవన నైపుణ్యం.

మానసిక ఆరోగ్యం: ఏకాగ్రతను పెంచి, ఒత్తిడిని తగ్గిస్తుంది.

గుర్తింపు: KIFI, WADA, TAFISA లకు అనుబంధం.

భారతదేశంలో కుడోను కుడో ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఇండియా (KIFI) నిర్వహిస్తుంది; దీనికి కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ గుర్తింపు ఉంది. కుడో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (KAT) దాని రాష్ట్ర సంస్థ.

అవకాశాలు

స్పోర్ట్స్ కోటా: రాష్ట్రం/దేశం తరపున ఆడినవారికి కళాశాల ప్రవేశాలు, నియామకాల్లో ప్రయోజనాలు అందే అవకాశం.

స్కాలర్‌షిప్‌లు: క్రీడా ప్రోత్సాహక పథకాల కింద నగదు బహుమతులు, ప్రోత్సాహకాలు.

ఛాంపియన్‌షిప్‌లు: జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి.

కెరీర్: కోచ్, రిఫరీ, టెక్నికల్ ఆఫీషియల్ సర్టిఫికేషన్.

అలవాటు: జీవితాంతం ఫిట్‌నెస్.

ఆంధ్ర ప్రదేశ్

విజయనగరం పట్టణ శిష్టకరణ నూతన కార్యవర్గం

11-10-2026 ఆదివారం నాడు విజయనగరంలో బృందావన్ అపార్ట్మెంట్స్ లో విజయనగరం జిల్లా శిష్టకరణ సంఘం ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పట్టణ శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ తోనంగి వెంకట గిరి మాట్లాడుతూ శిష్టకరణ కులం ఈ సమాజంలో ఎంతో పేరు ప్రతిష్ఠలు ఉన్న కులంగా గుర్తింపబడ్డామని అయితే ఆర్థికంగా వెనుకబాటు తనంలో ఉన్నామని అందువల్ల కుల అభివృద్ధి కోసం నూతనంగా ఎన్నికైన సభ్యులందరం జిల్లా సంఘం తో పాటు కృషి చేస్తాం అని అన్నారు. జిల్లా అధ్యక్షులు ఎంపీ గౌరీశ్వరరావు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సభ్యులందరంకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పట్టణ శిష్టకరణాల అభివృద్ధికి కృషి చేయాలని కోరేరు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం గౌరవ అధ్యక్షులుగా ఆర్. ఆనంద పట్నాయక్, కార్యదర్శి రేగ సురేష్, కోశాధికారిగా వాండ్రంగి వెంకటేష్, విజయనగరం జిల్లా పూర్వ అధ్యక్షులు అరికతోట తిరుపతిరావు, బలివాడ ధనుంజయ రావు, గంట్యాడ సంఘ డబ్బీరు నాగరాజు,రమేష్, పట్టణ సంఘం పూర్వకోశాధికారి బలివాడ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల అధికారులుగా విశ్వేశ్వరరావు, గండ్రెటి రమణ మూర్తి, పట్నాయకుని రామచంద్ర రావు గారు వ్యవహరించారు. ఎన్నికైన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు . ఏకగ్రీవంగా ఎన్నికైన విజయనగరం పట్టణ శిష్టకరణ నూతన కార్యవర్గం వివరాలు:-

సర్వ శ్రీ .....

1 అధ్యక్షుడు:- తోనంగి వెంకటగిరి
2. కార్యదర్శి:- నిడగంటి పట్నాయకుని ధూళికేశ్వరరావు
3. కోశాధికారి:- కరకవలస ఉమామహేశ్వరరావు
4. అసోసియేట్ అధ్యక్షుడు:- భోగిల శ్రీనివాస్
5. ఉపాధ్యక్షుడు ఒకటి:- మానాపురం రవిచంద్ర శేఖర్
6. ఉపాధ్యక్షుడు రెండు:- పట్నాయకుని లాలా లజపతిరాయ్
7. ఉపాధ్యక్షుడు మూడు:- కంటి మహంతి సుధా కిరణ్
8. ఉపాధ్యక్షుడు నాలుగు:-M.P.V.L నరసింహమూర్తి
9. ఆర్గనైజింగ్ సెక్రటరీ:- పట్నాయకుని ప్రమోద్ కుమార్
10. సహాయ కార్యదర్శి కూరాడ రవికుమార్
11. సహాయ కార్యదర్శి త్యాడ రామకృష్ణ
12. గౌరవ అధ్యక్షులుగా కంటి మహంతి మురహరి సంజీవరావు

- కార్యదర్శి త్యాడ రామకృష్ణ

పై కార్యవర్గమున నకు శుభాకాంక్షలు శుభాభినందనలు



శిష్టకరణ సంక్షేమ సేవా సంఘం రిజిస్టర్డ్ 912/ 2026, రాజమహేంద్రవరం సర్వసభ్య సమావేశము ముఖ్యాంశాలు

శిష్టకరణ సంక్షేమ సేవా సంఘం రిజిస్టర్డ్ 912/ 2026 శిష్టకరణ బంధు వర్గానికి నమస్కారములతో ... ది 11-10-2026వ తేదీన సాయంత్రం 5 గంటలకు స్థానిక అశోక కళ్యాణ మండపంలో జరిగిన మొదటి సర్వసభ్య సమావేశము యొక్క ముఖ్యాంశాలు.

తూర్పుగోదావరి జిల్లా శిష్టకరణ సంక్షేమ సంఘం యొక్క అడ్మిన్ కార్యదర్శి శ్రీ కుప్పిలి రవిశంకర్ గారు స్వాగతం వచనాలు పలుకగా సేవా సంఘం అధ్యక్షులు శ్రీ డబ్బీరు ఆనంద్ సభకు అధ్యక్షత వహించిరి. కార్యదర్శి శ్రీ వేణం రామచంద్రరావు హాజరైన బంధు వర్గానికి స్వాగతం చెప్పిరి. రవి స్వామి ప్రార్థన చేయగా తూర్పుగోదావరి జిల్లా శిష్టకరణ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ పిఎస్ ఎస్ ప్రకాశరావు (రవిస్వామి), జిల్లా కార్యదర్శి శ్రీ రఘుపాత్రుని సాయిబాబు, సీనియర్ నాయకులు మరియు మాజీ అధ్యక్షులు శ్రీ P V S కృష్ణారావు సంఘ శ్రేయోభిలాషులు శ్రీ కుప్పిలిరాజ, శ్రీ ఏలూరు వెంకన్న గార్లు అతిథిలుగా వేదికను అలంకరించిరి. పాలకవర్గాన్ని అధ్యక్షులు శ్రీ ఆనంద్ గారు సభకు పరిచయం చేయగా హాజరైన ప్రతి ఒక్కరూ వారి వారి పరిచయం చేసుకున్నారు.

తీర్మానములు

1) సంఘం రిజిస్ట్రేషన్ నిమిత్తము ఏర్పరిచిన పాలక, కార్యవర్గాన్ని, నేడు విస్తరింపజేసిన పాలకవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించిరి.

2) సంఘ నియమావలి అధ్యక్షులు ఆనంద్ సభాముఖంగా తెలియజేసిరి.

3) మన సంక్షేమ సేవా సంఘం మొదట కార్తీక సమారాధనను నవంబర్ 22వ తేదీన జరుపుకొనుటకు సభ ఆమోదించినది.

చివరిగా శ్రీ కుప్పిలి రవిశంకర్ గారి వందన సమర్పణతో సభ ముగిసినది.

సంపూర్ణ కార్యవర్గం. గౌరవ అధ్యక్షులు శ్రీ పి ఎస్ ఎస్ ప్రకాశరావు (రవి స్వామి) అధ్యక్షులు శ్రీ డబ్బీరు ఆనంద్ పట్నాయక్, ప్రధాన కార్యదర్శి శ్రీ వీణం రామచంద్రరావు ఉపాధ్యక్షులు శ్రీ ఉరిటి ప్రసాదరావు మాస్టారు, శ్రీ ఏలూరి వెంకన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ, శ్రీ ముళ్లపూడి నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ : శ్రీ కంటిమహంతి ప్రసాద్ పట్నాయక్ (రాజేష్), ట్రెజరర్ శ్రీ రావిపల్లి మన్మధరావు, *కార్యవర్గ సభ్యులు శ్రీ కుప్పిలి రవిశంకర్ శ్రీ జగ్గు మంత్రి సత్యనారాయణ, శ్రీ ఉదండ్రావు గంగాధర్, శ్రీమతి పక్కి పూజిత,శ్రీ అరుణ్ సలహా మండలి సభ్యులుశ్రీ బలివాడ లక్ష్మీనారాయణ (బాబురావు మాస్టారు) శ్రీ పట్నాయకుని నారాయణరావు.

ఆంధ్ర ప్రదేశ్

సేవలకు గాను కేంద్ర మంత్రి చేతుల మీదుగా సత్కారం పొందిన మనోజ్



శ్రీకాకుళం రిమ్స్ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ లో క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభంలో విశేష సేవలు అందించిన ఇన్‌ఛార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ పీవీఎస్ మనోజ్ ను కేంద్ర కేబినెట్ మంత్రి శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ఘనంగా సత్కరించారు.

రిమ్స్ ఆసుపత్రిలో అత్యాధునిక క్రిటికల్ కేర్ యూనిట్ ను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావడంలో మనోజ్ చూపిన అంకితభావం, సమర్థవంతమైన నిర్వహణను కేంద్ర మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ వైద్య రంగంలో ఇలాంటి అంకితభావం కలిగిన అధికారులు ఉండటం వల్లనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని కొనియాడారు.

శిష్టకరణం సేవా సంఘం కంచర పాలెం వారి ఉచిత మెగా వివాహ పరిచయ వేదిక

విశాఖ శిష్టకరణం సేవా సంఘం కంచర పాలెం వారి ఉచిత మెగా శిష్టకరణం వివాహ పరిచయ వేదిక 25-10-2026 నాడు విశాఖపట్నం లో, ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఎవరికీ ఇబ్బంది ఉండకూడదని ఈ కార్యక్రమం వాయిదా వేయడమైనది. దీనిని 15-11-2026 ఆదివారం నాడు పిక్నిక్ తో పాటుగా నిర్వహించడం జరుగుతుంది. దయచేసి గమనించగలరు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు అఖిల భారత శిష్టకరణ వివాహ పరిచయ వేదికలు, కీ శే బలివాడ హరిబాబు గారి ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాల నుండి మేమంతా కలిసి ఉచితంగా నిర్వహించుచున్న వివాహ వేదికలలో పాల్గొని సహకరిస్తూ, ఈ అవకాశాన్ని సంఘాలకతీతంగా శిష్టకరణాలందరూ వినియోగించు కోవడం అందరికి తెలిసిన విషయం. అలాగే కీ శే బలివాడ హరిబాబు గారి దివ్యాశీస్సులతో ఈ ఏడాది 15-11-2026 ఆదివారం నాడు నిర్వహించు మెగా శిష్ట కరణం వివాహ పరిచయవేదిక వివరాలు దిగువ తెలిపాము. వధూవరుల వివరాలతో పుస్తకాలు ఆ రోజు ఆవిష్కరించబడతాయి.

తేదీ.. 15-11-2026 ఆదివారం

సమయం.. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు

వేదిక.. విశాఖపట్నం లో..త్వరలో తెలియజేయడం జరుగుతుంది

ఇతర వివరాలకు VTB పట్నాయక్ Working ప్రెసిడెంట్ గారిని 9966078056 నెంబర్ లో సంప్రదించండి.

పి ఎన్ మూర్తి పట్నాయక్ అధ్యక్షులు 9182238426 జి వి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి 9440029473

- విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం కమిటీ 18-10-2026

సంఘం లోగో ఆవిష్కరణ



దసరా దశమి మహా పర్వదినం పురస్కరించుకుని రాజమహేంద్రవరం శిష్టకరణం సంఘము యొక్క లోగోను రాజమహేంద్రవరం పుర ప్రముఖులు మాజీ కార్పొరేటర్ మరియు మన సంఘం యొక్క గౌరవ అధ్యక్షులు అయిన శ్రీ భట్లంకి నాగ ప్రకాష్ గారిచే స్థానిక కోటిపల్లి బస్టాండ్ వద్దనిర్మించబడిన కనకదుర్గమ్మ అమ్మవారి గుడిలో సంఘం యొక్క లోగోను శ్రీ బట్టలంకి నాగ ప్రకాష్ చే ఆవిష్కరించడమైనది

ఈ శుభ సందర్భముగా సంఘము యొక్క అధ్యక్షులు శ్రీ శేఖర్ మంత్రి శ్రీనివాసరావు, ముఖ్య కార్యదర్శి శ్రీమతి డబ్బిరు విజయ దివాకర్ శ్రీ డబ్బిరు దివాకర్ గారు రౌతుల వీరభద్ర రావు , బెహరా గౌరీ శంకరు ఏలూరి దుర్గాప్రసాద్ (రాజమహేంద్రవరం జిల్లా ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షులు మరియు రౌతుల హనుమంతరావు, దీప్తి మహంతి ప్రకాష్ గారు,వీనం సుబ్బారావు గారు, రౌతుల సూర్య భాస్కర రావు మరియు బెహరా సత్యేంద్ర కుమార్ గారు వీనం సూరిబాబు పాల్గొని ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరిపించినారు

ముఖ్య గమనిక : 2016 శిష్టకరణ సేవాసమితి యూనిట్ పేరు మీద రిజిస్టర్ చేయబడిన సంఘమును అప్పటినుండి ఈరోజు వరకు వివిధ కారణములు వల్ల రెన్యువల్ చేయుట జరగలేదు. అందువలన కొత్త రిజిస్టర్ నెంబర్ తో సంఘమును ఏర్పాటు చేయడమైనదనీ గమని ప్రార్థన.



ఆంధ్ర ప్రదేశ్

హిరమండలం మండల శిష్ట కరణం సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

4-10-2026 ఆదివారం నాడు హిరమండలం మండల శిష్టకరణం సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. మండల కేంద్రంలోనీ శ్రీ జగన్నాథ స్వామి ఆలయం ప్రాంగణంలో సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

1) అధ్యక్షుడిగా డబ్బీరు కృష్ణారావు (9440841002)

2) ప్రధాన కార్యదర్శిగా బెహరా సుధాకర్, (9441067620)

3) ఉపాధ్యక్షులుగా 1.సదాశివుని రామ శంకర్, 2.బెహరా జగన్నాథం,

4) సహాయ కార్యదర్శులుగా 1. కరణం సంజీవ రావు, 2. అల్లిన సురేష్,

5) కోశాధికారి గా కోడూరు వంశీ,

6) ఆర్గనైజింగ్ కార్యదర్శి గా ఉదండరావు రాజేష్,

7) మహిళా కార్యదర్శి గా బెహరా ఉషా రాణి,

8)న్యాయ సలహాదారు గా నందిగాం ఆనందరావు,

9)గౌరవ అధ్యక్షుడిగా నందిగాం శ్రీనివాసరావు,

10) గౌరవ సలహాదారుడిగా రఘుపాత్రుని గోవింద పట్నాయక్ ,

11) కార్యవర్గ సభ్యులుగా 1 సదాశివుని నాగేశ్వరావు, 2 బలివాడ రామ కృష్ణ, 3 కరకవలస సురేష్, 4ఉరిటీ జయకృష్ణ ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు డబ్బీరు కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి బెహరా సుధాకర్ మాట్లాడుతూ.. మండలంలో శిష్టకరణ జాతి ఐక్యత, అభివృద్ధి, సంక్షేమానికి తోడ్పడతామని తెలిపారు. కుల సభ్యులకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా సంఘం పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.





అనంతరం ఇటీవల శుభలయ ఆర్ ఆర్ కాలనీ జడ్పీ హైస్కూల్ పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ) చైర్మన్ గా ఏకగ్రీవం గా నియమితులైన బెహరా జగన్నాథం పట్నాయక్ ను శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి సభ్యులంతా కలిసి ఘనంగా సత్కరించారు. తదుపరి సమావేశం వచ్చే నెల (నవంబర్ 1వ తేదీ) న సంఘ సమావేశం వుంటుందని తెలిపారు.

నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు ,శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ) చైర్మెన్ ల గా ఎన్నికైన శిష్టకరణాలు



1) 29-9-2026 నాడు జరిగిన గరివిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యస్. యం. సి. (SMC) చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మన శిష్టకరణ ప్రముఖులు, విజయనగరం జిల్లా శిష్టకరణ సంఘం కోశాధికారి, గరివిడి, గుర్ల మరియు మెరకముడిదాము మండలాల శిష్టకరణ సంఘ అధ్యక్షులు వాండ్రంగి వెంకటేష్ కి అభినందనలు.



2) గార జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యస్. యం. సి. (SMC) చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మన శిష్టకరణ ప్రముఖులు, శ్రీకాకుళం జిల్లా శిష్టకరణ సంఘం ఉపాధ్యక్షులు అయిన శ్రీ నొపడా నర్సింగ రావు గారికి అభినందనలు తెలియజేద్దాం.



3)29-9-2026 నాడు జరిగిన శుభలయ ఆర్ ఆర్ కాలనీ హైస్కూలు పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికల్లో చైర్మన్ గా ఎన్నికైన హిరమండలం కు చెందిన మన శిష్టకరణం ప్రముఖులు శ్రీ బెహరా జగన్నాథం పట్నాయక్ గారికి అభినందనలు.

జయదేవ్ కు సత్కారం

రెండు దశాబ్దాలగా వివాదంలో కొనసాగుతున్న రాజాం మున్సిపల్ ఎన్నికల తంతును కడచేర్చిన న్యాయవాది రఘుపాత్రని జయదేవేను సత్కరిస్తున్న రాజాం ఎమ్మెల్లేస్ కోండ్ర మురళీమోహన్, రాజాం కమిషనర్ రామచంద్రరావులు.



ఛత్తీస్‌గఢ్

డబ్బీరు ప్రభాకర్ కు సత్కారం

ఆంధ్ర అసోసియేషన్, రాయపూర్ ఇటీవల నిర్వహించిన అఖిలభారత స్థాయి నృత్యపోటీల నిర్వహణలో కార్యక్రమ పర్యవేక్షణకు ప్రశంసిస్తూ ప్రముఖ కవి, రచయిత సాహిత్యరత్న డబ్బీరు ప్రభాకర్ కు సత్కరిస్తున్న అంతర్జాతీయ నాట్యాచారిణి డా. ఎమ్. వరలక్ష్మి, సంస్థ అధ్యక్షులు శ్రీ జి. స్వామి మరియు ఛత్తీస్ గడ్ శిష్టకరణ సమాజధ్యక్షులు శ్రీ బి.రమేష్ పట్నాయక్ తదితరులు.



డా. రమేష్ పట్నాయక్ గారిచే ప్రతిష్టాత్మక శిక్షణ కోర్సుల నిర్వహణ

భారతదేశపు సీనియర్ లీడర్ ట్రైనర్ మరియు స్కౌట్స్ ఇండియా కమిషనర్ అయిన డాక్టర్ బి. రమేష్ పట్నాయక్ గారికి, న్యూఢిల్లీలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జాతీయ ప్రధాన కార్యాలయం ద్వారా, కర్ణాటక రాష్ట్రం కొరకు మంగళూరులోని పిలికుల వద్ద రెండు ప్రతిష్టాత్మక శిక్షణా కోర్సులైన అసిస్టెంట్ లీడర్ ట్రైనర్స్ మరియు ట్రైనర్ల పునఃప్రారంభ కోర్సును నిర్వహించడానికి నియమించబడే అదృష్టం లభించింది. ఇది ఒక గొప్ప బాధ్యత మరియు గౌరవం.



ఒడిశా

డా. భీమారావు కు సత్కారం

2026 సెప్టెంబర్ 2న, IEI శ్రీనగర్ [కాశ్మీర్] సెంటర్ చైర్మన్ ఇంజనీర్ ఫెర్డౌస్ గారు, డాక్టర్ ప్రొఫెసర్ రఘుపత్రుని భీమారావు గారిని సత్కరించారు. IEI కెమికల్ ఇంజనీరింగ్ విభాగం చైర్మన్ ప్రొఫెసర్ మధు గారు, డాక్టర్ భీమారావు గారిని సభికులకు పరిచయం చేశారు. డాక్టర్ భీమారావు గారు IEI శ్రీనగర్ బృందానికి తన కృతజ్ఞతలను తెలియజేశారు.

గమనిక: ఆయన చేతిలో ఉన్న 'చినార్' (Chinar) ఆకు, శ్రీనగర్‌లోని ప్రతి మూలలోనూ కనిపించే ఒక సాధారణ వృక్షానికి చెందినది. విశేషమేమిటంటే, ఇదే ఆకు కెనడా జాతీయ జెండాలో కూడా కనిపిస్తుంది.



కలం స్నేహితులు

చిత్ర కవితలు – నవంబర్ 2026

గ్రూప్ నియమానుసారం ప్రతి బుధ వారం చిత్ర కవితలు జరుగుతాయి. సభ్యులు ఒక చిత్రాన్ని చూసి, ఆలోచనాత్మకంగా వ్యక్తీకరించిన కవితలను 10 పంక్తులకు మించకుండా రాయాలి. సెప్టెంబర్ - 2026 నెలలో చిత్ర కవితలు కార్యక్రమానికి ఇచ్చిన చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.

- గౌరిప్రసాద్ కరకవలస, చిత్రకవిత నిర్వాహకుడు
అడ్మిన్స్ బృంద, కలం స్నేహితులు కళావేదిక









ఆడవరం లో ఘనంగా బాణాల పండుగ



సంస్కృతి సాంప్రదాయాలు నిలబెడుతున్న విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఉమాకవిభోగెల.

గార మండలం ఆడవరం లో పనిచేసి పదవీవిరమణ పొందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, భోగెల ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామం లోపాఠశాల తెరిచిన తరువాత భాణాల పండుగ నిర్వహించారు. చిన్నారులతో కలిసి సందడి చేసి, తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, కార్యక్రమంలో చిన్నారులు పాడిన "ఏదయ్యా... మీ దయ మామీద లేదయ్యా" అనే పాటకు విద్యార్థులు నృత్యప్రధర్శన చేసి గ్రామం లో పాటలుపాడి సందడిచేశారు. అలనాటి సంస్కృతిని పరిరక్షించేందుకు విశ్రాంత ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేస్తున్నందుకు గ్రామస్తులు ఉమాకవికి అభినందనలు తెలిపారు. ఇదిలా ఉండగా పాఠశాల లో పనిచేసినవుడు ప్రతీ సంవత్సరం బాణాల పండుగ, విజ్ఞాన బొమ్మలకొలువు, కవులు చరిత్ర కారులు దినోత్సవం, వినూత్నం గా జెండాలు తయారు చేయడం జరిగేదని ఉమామహేశ్వరరావు గుర్తు చేశారు.

సౌభ్రాతృత్వ పుట – కలం స్నేహితులు


సాహితీ సేవ లో శిష్టకరణములు




1) విశాఖపట్నంలో 2026 అక్టోబర్ 10,,11తేదీలలో జరిగిన సాహిత్య సమ్మేళనం కు హాజరైన మన శిష్టకరణ కవులు శేఖరమంత్రి ప్రభాకర్, (విశాఖపట్నం), పక్కి రవీంద్రనాథ్ (పార్వతీపురం) మరియు కె వి రాజారావు (శ్రీకాకుళం).

2) విశాఖపట్నం ద్వారకానగర్ లోని పబ్లిక్ లైబ్రరీ ఏసీ హాల్ లో సహృదయ సాహితీ ఆధ్వర్యంలో వారి 3554 వ సభలో పాలకొండ వాస్తవ్యులు, శిష్ట కరణం ప్రముఖులు కవిరత్న కీ శే మునగవలస నరసింగరావు గారు 1960 దశకం లో రచించిన శ్రీ సాంధ్ర గీతగోవింద కావ్యము యొక్క 2026 లో ప్రచురించిన గ్రంథం ఆహూతుల సమక్షం లో ఆవిష్కరించబడింది.1` జయదేవుని గీతగోవిందం అష్టపదులు ను ఆంధ్రీకరించిన రచించిన ఈ పుస్తకాన్ని రచయిత కుమారులు శ్రీ మునగవలస దుర్గాప్రసాద్ పట్నాయక్ గారి సౌజన్యం తో ప్రిం చారు.సభలో ముఖ్య అతిథి శ్రీ వి బాలమోహన్ దాస్ గారు ఆవిష్కరించారు. శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారు అధ్యక్షత వహించిన ఈ సభలో శ్రీ దామెర వెంకట సూర్యారావు ఈ గ్రంథ పరిచయం చేస్తూ చక్కని ఆంధ్రీకరణ గ్రంథం అని కొనియాడారు. శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు గారు మరియు శ్రీమతి పేరాల హరిప్రియ గారు ఆత్మీయ అతిథులుగా హాజరయ్యారు. సహృదయ సాహితీ సంస్థ ద్వారా ఆవిష్కరించిన పుస్తకాలలో ఇది 88 వ పుస్తకం అని శ్రీ ప్రభాకర్ గారు తెలిపారు. శ్రీ దుర్గాప్రసాద్ పట్నాయక్ గారు వారి స్కూల్ లో క్లాస్ మేట్ లను కూడా ఆహ్వానించారు. వారందరికీ పుస్తకం ను అందించారు. సాయంత్రం 6గంటలకు ప్రారంభమైన సభ ఆద్యంతమూ ఎంతో ఆసక్తి తో సాగి రాత్రి 8-30 గంటలకు వందన సమర్పణతో ముగిసింది. సభాప్రాంగణం ఆహూతులతో నిండి పోయింది. హాజరయిన అందరికీ పుస్తకాన్ని బహుమతిగా అందజేశారు. శ్రీ పోలుమహంతి గారి స్పీచ్ అందరినీ ఆకట్టుకుంది.







3) 2-10-2026 నాడు పార్వతీపురం లో జరిగిన పుస్తకావిష్కరణ సభలో ముఖ్య అతిథి రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీమతి ఎం మాధురి గారు రచయిత కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, పార్వతీపురం కు చెందిన మన శిష్టకరణ సాహితీవేత్త శ్రీ బెలగాం భీమేశ్వర రావు రాసిన "భూమి నవ్వాలి" పుస్తకాన్ని అతిథులు, ఆహూతుల సమక్షంలో ఆవిష్కరించారు.వీరికి అభినందనలు.

4) శ్రీ కరకవలస గౌరీప్రసాద్ గారు అడ్మిన్ గా ఉన్న కథా కదంబం అనే గ్రూప్ లో మన శిష్టకరణం రచయితలు నిర్వహించిన కథల పోటీ లో 10 మంది పాల్గొని 10 కథలు పంపించారు. న్యాయనిర్ణేత శ్రీ పి వి రమణ గారు వాటిలో ఉత్తమమైన రెండు కథలు ఎంపికచేసి చెరి 116 రూ నగదు బహుమతిగా ప్రకటించారు. బహుమతులు అందజేసినవారు శ్రీ అనంతపట్నాయకుని కిషోర్ గారు మరియు శ్రీ సదాశివుని లక్ష్మణరావు గారు.

ఎంపికైన కథలు

i) శ్రీ GLMR పట్నాయక్ గారి కథ "అలకలో అందం"

ii) శ్రీ పట్నాయకుని శంకర్ ప్రసాద్ గారి కథ. సైన్సు...న్యూ...సెన్సు



5)తెలుగు విజ్ఞాన సర్వస్వం పెద్ద బాలశిక్ష విశిష్టతపై తెరవే విద్వత్ ప్రసంగం

నూట డెబ్భై వసంతాల సుదీర్ఘ చారిత్రక వైభవం కలిగిన తెలుగు విజ్ఞాన సర్వస్వం పెద్ద బాలశిక్ష ప్రాశస్త్యాన్ని వివరిస్తూ, తెలుగు రచయితల వేదిక (తెరవే) ప్రతినిధులు డిజిటల్ మాధ్యమమైన యూట్యూబ్ వేదికగా ప్రత్యేక ప్రసంగం గావించారు. ఈ సందర్భంగా తెరవే అధ్యక్షులు ఉత్తరావల్లి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రఘుపాత్రుని వెంకట రమణమూర్తి ప్రసంగిస్తూ తెలుగు నేల సంస్కృతి సంప్రదాయాలు, తరతరాల ఆచార వ్యవహారాలు, లలిత కళలు, బహుముఖ సాహిత్య ప్రక్రియలను భావితరాలకు అందించడంలో పెద్ద బాలశిక్ష పోషించిన విశిష్ట పాత్రను సమగ్రంగా వివరించారు. ప్రముఖ నామ విజ్ఞాన వేత్త వాండ్రంగి కొండలరావు మాస్టారు మార్గదర్శకత్వంలో రూపుదిద్దుకున్న ఈ విశేష దృశ్య రూపకాన్ని బుధవారం ఎస్ కే మోటివేటర్స్ యూట్యూబ్ ఛానల్ లో ఉరిటి సూర్య ప్రసాదరావు మాస్టారు ఆవిష్కరించారు. తెలుగు భాషాభిమానులను, సాహిత్యాభిలాషులకు విశేషంగా ఆకట్టుకుంటున్న వైవిధ్యభరితమైన ప్రసంగం భాషా వికాసానికి దర్పణం పడుతోంది



Vivaha Vedika



Vivaha Vedika is a new initiative from Lekha. Being a sensitive subject, we are wary of the pitfalls in managing the function of match-making. We are, therefore, starting with just a handful of prospective brides and grooms. Please excuse us for any errors, omissions or misrepresentations. This will be an evolving initiative, and we will improve as the time goes by.

Prospective Brides & Grooms



పేరు	సునీల్ కుమార్
ఇంటిపేరు	వడ్రంగి
తండ్రి పేరు	ఎ. సన్యాసిరావు
గోత్రం	అత్రేయ
పుట్టిన తేది	9-Nov-1987
నక్షత్రం	మృగశిర
ఎత్తు	5' 5"
రంగు	
వృత్తి	వ్యాపారం అధ్యయన సంస్
వసిచేసే స్థలం	రాజం
విద్యార్హత	MCA
ప్రాధన్యత	ఏదైనా స్నేహపూర్వక కుటుంబం

పేరు	శివ కృష్ణ
ఇంటిపేరు	వడ్రంగి
తండ్రి పేరు	ఎ. అప్పారావు
గోత్రం	నాగేశ్వరుడు
పుట్టిన తేది	3-Feb-1994
నక్షత్రం	స్వాతి
ఎత్తు	5' 6"
రంగు	
వృత్తి	ప్రైవేట్ ఉద్యోగి ఐసిటి కో.
వసిచేసే స్థలం	
విద్యార్హత	BE / B.TECH
ప్రాధన్యత	

పేరు	వెంకట సుధీర్ కుమార్
ఇంటిపేరు	రెగుులవల్సా
తండ్రి పేరు	ఆర్ ఏ రమణమూర్తి
గోత్రం	భరద్వాజ
పుట్టిన తేది	23-Oct-1996
నక్షత్రం	శతబిష
ఎత్తు	
రంగు	
వృత్తి	ప్రభుత్వ సేవ ఇస్రో
వసిచేసే స్థలం	విశాఖపట్నం
విద్యార్హత	
ప్రాధన్యత	



పేరు	మౌనిక
ఇంటిపేరు	జమిలి
తండ్రి పేరు	జె. శీనివాస్
గోత్రం	పరాసర
పుట్టిన తేది	8-Sep-1999
నక్షత్రం	మాఘ
ఎత్తు	
రంగు	తెలుపు
వృత్తి	ఉద్యోగం చేయడం లేదు
వసిచేసే స్థలం	
విద్యార్హత	B.SC
ప్రాధన్యత	

పేరు	సుభాషిణి
ఇంటిపేరు	దబీరు
తండ్రి పేరు	దివంగత డి. ఈశ్వర్ రావు
గోత్రం	కశ్యప
పుట్టిన తేది	5-Jun-1990
నక్షత్రం	స్వాతి
ఎత్తు	5' 6"
రంగు	గోధుమ రంగు
వృత్తి	
వసిచేసే స్థలం	
విద్యార్హత	B.COM
ప్రాధన్యత	

పేరు	మేఘన ప్రీతి
ఇంటిపేరు	అడ్డపుసీల
తండ్రి పేరు	ఎ. గౌరీ శంకర రావు
గోత్రం	
పుట్టిన తేది	8-Jun-2000
నక్షత్రం	మాఘ
ఎత్తు	5' 1"
రంగు	తెలుపు
వృత్తి	
వసిచేసే స్థలం	
విద్యార్హత	BE / B.TECH
ప్రాధన్యత	

పేరు	సాయి మానస
ఇంటిపేరు	చంద్రమహంతి
తండ్రి పేరు	సి. ఎ. రవిశంకర్
గోత్రం	కౌశిక
పుట్టిన తేది	13-Feb-1999
నక్షత్రం	ఉత్తరాషాడ
ఎత్తు	5' 4"
రంగు	తెలుపు
వృత్తి	ప్రైవేట్ ఉద్యోగి సాఫ్ట్‌వేర్
వసిచేసే స్థలం	హైదరాబాద్
విద్యార్హత	BE / B.TECH
ప్రాధన్యత	మానవ సంబంధాలున్న మంచి కుటుంబం

పేరు	అంకిత దాస్
ఇంటిపేరు	దాస్
తండ్రి పేరు	జగదీష్ దాస్
గోత్రం	
పుట్టిన తేది	18-Sep-1997
నక్షత్రం	రేవతి
ఎత్తు	5' 4"
రంగు	తెలుపు
వృత్తి	ప్రైవేట్ ఉద్యోగి
వసిచేసే స్థలం	బెంగళూరు
విద్యార్హత	B.SC
ప్రాధన్యత	

GET MORE PROFILES ONLINE

This page contains only a handful of profiles, just to give you an idea of our repository. For more, visit:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

For Queries, Contact: Naresh Dasimantri - 96405 67625

మన యూట్యూబర్లు

వేణు ట్రుథ్ ఛానల్ - ఎన్నికలపై Artificial Intelligence (AI) నిజంగా ముప్పుగా మారుతోందా?

ఎన్నికలపై Artificial Intelligence (AI) నిజంగా ముప్పుగా మారుతోందా?

డీప్‌ఫేక్ వీడియోలు, AI-generated fake news, సైబర్ దాడులు, సోషల్ మీడియా దుష్ప్రచారం ప్రజాస్వామ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తున్నాయి?

ప్రపంచవ్యాప్తంగా ఎన్నికల సమయంలో AI Technology, Cyber Security, Digital Propaganda కీలక అంశాలుగా మారాయి. 2016 అమెరికా ఎన్నికల సైబర్ వివాదాల నుంచి 2020 ఎన్నికల భద్రత వరకు.. ఇప్పుడు AI యుగంలో ఎదురవుతున్న కొత్త సవాళ్లను ఈ వీడియోలో సులభమైన తెలుగులో విశ్లేషించాం

https://youtu.be/rt3I4dFu9e0?si=HKjdhi9Oqw-3Yxwo




శ్రీ గౌరీప్రసాద్ రూపొందించిన 'Thar ROXX' గీతం

@anandmahindra గారూ, 'Thar ROXX' అనేది కేవలం ఒక వాహనం మాత్రమే కాదు, అదొక భావోద్వేగం. దాని ధృడమైన ఆకృతి మరియు స్ఫూర్తితో ప్రేరణ పొంది, నేను ఒక అభిమానిగా ఈ గీతాన్ని (anthem) రూపొందించాను: "Thar ROXX Anthem — It's an Emotion!" ఇది మీకు నచ్చుతుందని ఆశిస్తున్నాను.

https://youtu.be/SjBS_hwOrNo

#TharROXX #SongsByGP



డాక్టర్ కృష్ణ విజయం స్ఫూర్తి వీడియోలు



1) ఒక నాటకం... ఎన్నో జీవిత పాఠాలు!

విద్యా రంగంలో నాటకం | కళా విద్య విద్యా రంగంలో నాటకం మరియు కళలు ఎందుకు ముఖ్యమైనవి? విద్యార్థులలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం మరియు సంపూర్ణ వికాసాన్ని ప్రోత్సహించడానికి ఉపాధ్యాయులు ఏమి చేయగలరు? ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ శిక్షకులు, విద్యార్థి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు ప్రత్యేకంగా ఉపయోగపడే ఈ విజ్ఞానదాయకమైన సదస్సు కోసం డాక్టర్ కృష్ణతో చేరండి. 🗓️ తేదీ: 15 అక్టోబర్ 2026 ⏰ సమయం: ఉదయం 11:30 IST 🔗 ప్రత్యక్ష ప్రసారం చూడండి: https://youtube.com/live/kK36Eq8ZiUs?feature=share దయచేసి చేరండి, వీక్షించండి మరియు తోటి విద్యావేత్తలతో పంచుకోండి! —డాక్టర్ కృష్ణ



2) ప్రేమా? లేక TOXIC RELATIONSHIP?

నిజమైన ప్రేమకు, విషపూరిత సంబంధానికి మధ్య తేడా తెలుసా?

మీ సంబంధంలో గుర్తించాల్సిన ముఖ్యమైన సంకేతాలు తెలుసుకోవడానికి ఈ వీడియో చూడండి!

ఇప్పుడే చూడండి:

https://youtu.be/TAoKv2NDc7E?si=pOthrxF6aFV0gYLU



వీడియోను Like చేయండి, Share చేయండి,

Dr. Krishna Vijayam ఛానల్‌ను Subscribe చేయండి.

—డాక్టర్ కృష్ణ

ప్రతిభాస్థలి

యువ చెస్ క్రీడాకారుడు సేతుమాధవ్ యెల్లుమహంతి తో మాటమంతి



చెస్ ఒలింపియాడ్‌లో భారత ఆటగాళ్లు రజత పతకం సాధించి సత్తా చాటగా, శ్రీకాకుళానికి చెందిన యువ చెస్ క్రీడాకారుడు సేతుమాధవ్ యెల్లుమహంతి యూరప్ చెస్ సర్క్యూట్‌లో తనదైన ముద్ర వేస్తున్నాడు. హంగేరీలో జరిగిన 'కనిజ్సా ఓపెన్'లో చైనా గ్రాండ్‌మాస్టర్ వాన్ యుంగువేపై తన తొలి క్లాసికల్ విజయాన్ని నమోదు చేయడంతో పాటు, తొలి ఐఎం (ఇంటర్నేషనల్ మాస్టర్) నార్మ్‌ను సాధించి తన గ్రాండ్‌మాస్టర్ లక్ష్యం వైపు కీలక అడుగు వేశాడు.

శ్రీకాకుళం నుంచి అంతర్జాతీయ చెస్ సర్క్యూట్ వరకు సాగిన ఈ ప్రయాణంలో ఎన్నో సవాళ్లు, కుటుంబ సభ్యుల త్యాగాలు, స్వీయ శిక్షణ, ఆర్థిక ఇబ్బందులు, అంతర్జాతీయ అనుభవం ఉన్నాయి. భవిష్యత్తులో గ్రాండ్‌మాస్టర్‌గా ఎదగాలనే సుదీర్ఘ లక్ష్యంతో ముందుకు సాగుతున్న సేతుమాధవ్ యెల్లుమహంతితో 'సత్యం' ప్రత్యేక ముఖాముఖి.

సత్యం: సేతుమాధవ్, మీ విజయానికి హృదయపూర్వక అభినందనలు. అసలు మీ చెస్ ప్రయాణం ఎలా ప్రారంభమైంది?

సేతుమాధవ్: ముందుగా ధన్యవాదాలు సార్. మాది శ్రీకాకుళం. నిజానికి నేను చెస్‌ను కాస్త ఆలస్యంగానే ప్రారంభించాను. దాదాపు 11 ఏళ్ల వయసులో మా నాన్నగారు ఎల్లుమహంతి శ్రీనివాస వసంతకుమార్, అమ్మ అనూషలు నాకు చెస్‌ను పరిచయం చేసి, ఈ ఆటపై ఆసక్తి కలిగించారు. నాన్నగారు వృత్తిరీత్యా ప్రభుత్వ ఉద్యోగి, అమ్మ గృహిణి. నా తొలి రోజుల్లో కోచ్ చంద్రమౌళి నాకు చెస్‌లో ప్రాథమిక పునాది వేశారు. ఆ తర్వాత భీమారావు, కిశోర్‌లు నిరంతరం అండగా నిలిచి మార్గనిర్దేశం చేశారు. అలాగే ఎన్. రామరాజు గారి శిక్షణ కూడా నాకు ఎంతో ఉపయోగపడింది.

సత్యం: ప్రస్తుతం విదేశాల్లో పోటీలు ఆడుతూ, మీ శిక్షణను, ప్రిపరేషన్‌ను స్వతంత్రంగా ఎలా నిర్వహిస్తున్నారు?

సేతుమాధవ్: ప్రస్తుతం పూర్తిస్థాయిలో అధికారిక కోచ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందే పరిస్థితి నాకు లేదు. ప్రొఫెషనల్ గ్రాండ్‌మాస్టర్ స్థాయి శిక్షణకు భారీగా ఆర్థిక వనరులు అవసరం. అందుకే మా కుటుంబానికి ఉన్న పరిమిత వనరులను యూరప్‌లో టోర్నమెంట్లు ఆడటానికి, అక్కడి చెస్ వాతావరణాన్ని అనుభవించడానికే వినియోగించాలని నిర్ణయించుకున్నాం. నేను చెస్‌బేస్, అత్యాధునిక ఇంజిన్లు, లోతైన గేమ్ విశ్లేషణల ద్వారా స్వయంగా సన్నద్ధమవుతున్నాను. ప్రో చెస్ ట్రైనింగ్, జాకబ్ ఆగార్డ్ రూపొందించిన 'కిల్లర్ చెస్ ట్రైనింగ్' వంటి ఆన్‌లైన్ వేదికలతో పాటు పుస్తకాలను ఉపయోగిస్తున్నాను. నా స్నేహితుడు వేదాంత్ పనేసర్‌తో కలిసి ఆలోచనలు పంచుకుంటూ, వివిధ వ్యూహాలపై చర్చిస్తూ నా ఆటను మెరుగుపరుచుకుంటున్నాను. ఇంతకుముందు జీఎం దేబాశిష్ దాస్, జీఎం జి.ఎన్.గోపాల్, జీఎం అలెగ్జాండర్ గోలోష్‌పోవ్ వద్ద కూడా శిక్షణ తీసుకున్నాను.

సత్యం: 11 ఏళ్ల వయసులో చెస్ ప్రారంభించిన మీరు ఇప్పుడు ఐఎం నార్మ్ సాధించే స్థాయికి వచ్చారు. ఈ ప్రయాణంలో మీలో వచ్చిన ప్రధాన మార్పు ఏమిటి?

సేతుమాధవ్: మొదట్లో చెస్‌ను ఒక ఆటగా మాత్రమే చూసేవాడిని. క్రమంగా అది నా జీవితంలో ఒక ముఖ్యమైన భాగమైంది. ఇప్పుడు ఒక గేమ్ ఆడేటప్పుడు కేవలం గెలుపు గురించి మాత్రమే కాకుండా పొరపాట్లను అర్థం చేసుకోవడం, ప్రత్యర్థి ఆలోచనలను అంచనా వేయడం, తీవ్ర ఒత్తిడిలో సరైన నిర్ణయాలు తీసుకోవడంపై దృష్టి పెడుతున్నాను. గెలుపోటములు రెండింటి నుంచీ నేర్చుకోవాలి. ముఖ్యంగా ఓడిపోయిన గేమ్‌ను విశ్లేషించినప్పుడే లోపాలు స్పష్టంగా తెలుస్తాయి. వాటిని సరిదిద్దుకుంటూ ముందుకు సాగడమే నా ప్రయత్నం.

సత్యం: మీ ఆటలో ఎప్పుడు ఒక ముఖ్యమైన మలుపు వచ్చిందని భావిస్తున్నారు?

సేతుమాధవ్: యూరప్‌లో వరుసగా బలమైన ఆటగాళ్లతో ఆడటం ఎంతగానో ఉపయోగపడింది. ముఖ్యంగా అధిక రేటింగ్ ఉన్నవారితో తలపడినప్పుడు నా లోపాలు స్పష్టంగా కనిపించాయి. ప్రతి టోర్నమెంట్ నాకు ఒక కొత్త పాఠం నేర్పింది. నా ఓపెనింగ్ ప్రిపరేషన్, గేమ్ సమయంలో తీసుకునే నిర్ణయాలు, టైమ్ మేనేజ్‌మెంట్ వంటి అంశాల్లో మెరుగుదల అవసరమని గుర్తించాను. అంతర్జాతీయ టోర్నమెంట్లలో నిరంతరం ఆడటం వల్లే నా ఆటను మరింత లోతుగా విశ్లేషించుకునే అవకాశం లభించింది.

సత్యం: భారతదేశంలో ప్రతిభ ఉన్నప్పటికీ, అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి ప్రధానంగా ఎదురయ్యే సమస్యలేమిటి?

సేతుమాధవ్: ప్రతిభ ఒక్కటే సరిపోదు. మంచి కోచింగ్, నిరంతర టోర్నమెంట్ అనుభవం, ప్రయాణ ఖర్చులు, శిక్షణకు అవసరమైన వనరులు.. ఇవన్నీ కావాలి. ముఖ్యంగా విదేశీ టోర్నమెంట్లలో పాల్గొంటేనే బలమైన ఆటగాళ్ల వ్యూహాలు, గేమ్ నిర్వహణ శైలిని అర్థం చేసుకోగలం. అయితే ప్రతి కుటుంబానికి విదేశీ ఖర్చులను భరించడం సాధ్యం కాదు. అందుకే ప్రతిభావంతులకు సరైన సమయంలో ఆర్థిక సహాయం, శిక్షణా సదుపాయాలు అందడం అత్యంత ఆవశ్యకం.

సత్యం: క్రీడల్లో మన దేశం సాధిస్తున్న పురోగతితో పోలిస్తే చెస్‌కు ఇంకా ప్రోత్సాహం అవసరమని భావిస్తున్నారా?

సేతుమాధవ్: కచ్చితంగా! అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనుకునే ఆటగాళ్లకు దీర్ఘకాలిక ఆర్థిక, శిక్షణ సహాయం ఎంతో అవసరం. మన దేశంలో 2000+, 2100+, 2200+, 2300+ రేటింగ్ విభాగాల్లో ప్రభుత్వమే ప్రత్యేక టోర్నమెంట్లను నిర్వహించాలి. దీనివల్ల ఆటగాళ్లకు తమ స్థాయికి తగిన బలమైన ప్రత్యర్థులతో తలపడే అవకాశం లభిస్తుంది. అలాగే అంతర్జాతీయ స్థాయిలో సీఎం, ఎఫ్ఎం, ఐఎం టైటిళ్లు సాధించిన క్రీడాకారులకు స్కాలర్‌షిప్ సదుపాయాలు కల్పించి ప్రోత్సహించాలి.

సత్యం: చైనా గ్రాండ్‌మాస్టర్ వాన్ యుంగువేపై సాధించిన క్లాసికల్ విజయం మీకు ఎంత ప్రత్యేకమైనది?

సేతుమాధవ్: ఆ విజయం చాలా ప్రత్యేకమైనది. ముఖ్యంగా అది తప్పనిసరిగా గెలవాల్సిన చివరి రౌండ్ మ్యాచ్ కావడంతో తీవ్ర ఒత్తిడి ఉంది. అయినప్పటికీ నా ఆటపై పూర్తి నమ్మకంతో ఆడి గెలిచాను.

సత్యం: ఐఎం నార్మ్ సాధించిన తర్వాత మీ తదుపరి లక్ష్యం ఏమిటి?

సేతుమాధవ్: ఇది నా ప్రయాణంలో ఒక మైలురాయి మాత్రమే. మిగిలిన ఐఎం నార్మ్ సాధించి, అవసరమైన రేటింగ్‌ను చేరుకోవడం తక్షణ లక్ష్యం. నా అంతిమ లక్ష్యం మాత్రం గ్రాండ్‌మాస్టర్ కావడమే!

సత్యం: చివరిగా చెస్‌లోకి రావాలనుకునే ఔత్సాహిక క్రీడాకారులకు మీరు ఇచ్చే సందేశం?

సేతుమాధవ్: అవకాశాలు పరిమితంగా ఉన్నాయని వెనకడుగు వేయకండి. అందుబాటులో ఉన్న వనరులతోనే నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగాలి. ఓటములను శిక్షణలో భాగంగానే చూడాలి. సరైన సమయం వచ్చినప్పుడు అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి.

సత్యం: ఆల్ ది బెస్ట్ సేతుమాధవ్!

సేతుమాధవ్: థాంక్యూ సార్!


కాప్టెన్ స్మిత్ చిత్రాన్ని కాకి ఈక పై రాహుల్ రూపొందించిన కళాకృతి



శ్రీకాకుళంకు చెందిన శ్రీ రాహుల్ వాడడ, కాకి ఈకపై కెప్టెన్ స్మిత్ పై రూపొందించిన కళాకృతి "ఇటీవలి విమాన ప్రమాదంలో అద్భుతమైన ధైర్యాన్ని, సమయస్ఫూర్తిని ప్రదర్శించిన సాహస పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చార్ కు ఈ కళాకృతి ఒక వినయపూర్వకమైన నివాళి.

గౌరవం, ధైర్యం మరియు కృతజ్ఞతకు చిహ్నంగా ఈ సూక్ష్మ చిత్రాన్ని కాకి ఈకపై రూపొందించారు. '174' అనే సంఖ్య విమానంలోని ప్రయాణికులను సూచిస్తుంది, ఇది ఈ కళాకృతికి మరింత అర్థాన్ని ఇస్తుంది.

ధర్మారావు చే కళాకృతి



భువన కరణం

ఒక ప్రఖ్యాత శిష్టకరణంం వారి శతజయంతి - కీ. శే ప్రహ్లాద్ పట్నాయక్

నవంబర్ 26న, మన ప్రియమైన దివంగత ఇంజినీర్ మునగవలస ప్రహ్లాద్ పట్నాయక్ గారిని మనం ప్రగాఢమైన గౌరవంతో, ఆప్యాయతతో స్మరించుకుంటున్నాము. ఆయన జీవిత విశేషాలను, నివాళిని వారి వంశం తరపున, అమెరికాలోని బాల్టిమోర్‌లో నివసిస్తున్న ఆయన పెద్ద కుమారుడు శ్రీ సుకుమార్ పట్నాయక్ కింద రాశారు. శ్రీ ప్రహ్లాద్ పట్నాయక్ తమ వృత్తి జీవితంలోనూ, వ్యక్తిగత జీవితంలోనూ మన అత్యున్నత వ్యక్తిత్వాలలో ఒకరు. ఆయన సాధారణ సమాజానికి, దశాబ్దాల పాటు ఒడిశాలోని సిష్టకరణాలు మరియు AISKA సంఘ నాయకుడిగా విశేష సేవలు అందించారు. ఆయన సుదీర్ఘ విజయవంతమైన వృత్తి జీవితం తర్వాత ఒడిశా ప్రభుత్వానికి ప్రధాన కార్యదర్శి (పనులు)గా పదవీ విరమణ చేశారు. ఆయన ఒడిశాలోని ఉత్కల్ షల సంఘానికి కార్యదర్శిగా మరియు అధ్యక్షుడిగా పనిచేశారు. 1970 నుండి 2010 మధ్య కాలంలో అఖిల భారత సిష్టకరణాల సంఘం క్లిష్ట పరిస్థితులలో ఉన్నప్పుడు, ఆయన తన నాయకత్వం మరియు మార్గదర్శకత్వంతో దానికి అధ్యక్షుడిగా మరియు గౌరవ అధ్యక్షుడిగా పలు బాధ్యతలు నిర్వహించారు.

శ్రీ పట్నాయక్ 1976 నుండి 2006 వరకు సత్యసాయి ఆర్గనైజేషన్ యొక్క రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గా మరియు సత్యసాయి ట్రస్ట్‌లో సభ్యులుగా పనిచేశారు. ఆయన సత్యసాయి కళాశాలకు సిండికేట్ సభ్యులుగా మరియు భువనేశ్వర్‌లోని సత్యసాయి మహిళా కళాశాలకు ట్రస్ట్ సభ్యులుగా ఉన్నారు. ఆయన కళాశాలల నిర్మాణానికి మరియు అన్ని ప్రభుత్వ అనుమతులను పొందడానికి సహాయపడ్డారు. ఆయన అప్పటి పార్లమెంట్ సభ్యులు శ్రీ బ్రహ్మానంద పాండా గారి కన్వీనర్‌షిప్‌లో భువనేశ్వర్‌లో సత్యసాయి పాఠశాలను కూడా నిర్మించారు. ఆయన భువనేశ్వర్‌లోని ఎస్.ఎస్. మహిళా కళాశాలలో కంప్యూటర్ సెంటర్‌కు స్పాన్సర్ చేశారు. ఆయన భువనేశ్వర్ డెవలప్‌మెంట్ అథారిటీకి చైర్మన్‌గా ఉన్నారు. ఆయన ఒడిశా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ (OBCC)కి చైర్మన్‌గా మరియు ఒడిశా రెడ్ క్రాస్ ఆర్గనైజేషన్‌కు అధ్యక్షుడిగా కూడా పనిచేశారు.

శ్రీ ప్రహ్లాద్ పట్నాయక్


(26-11-1926 : 16-08-2015)

ఒక సామాన్యమైన ప్రారంభం నుండి, జీవితపు శిఖరాలకు కృపతో ఎదగడమే మా తండ్రి, శ్రీ ప్రహ్లాద్ పట్నాయక్‌ను వర్ణించడానికి సరళమైన మార్గం. తాను ఎక్కడి నుండి వచ్చాడో మర్చిపోకుండా, తన జీవితాంతం ఎంతో నిరాడంబరంగా ఉంటూ, ఉన్నత శిఖరాన్ని చేరుకోవాలనే తపనతో జీవించాడు. శ్రీ ములగవలస కృష్ణమూర్తి, సత్యవతి పట్నాయక్‌ల ఐదుగురు సంతానంలో మొదటివాడైన అతను, తన ప్రయాణంలో వారికి గర్వకారణంగా నిలిచాడు. డబ్బు, సౌకర్యాలు లేకపోయినా శ్రద్ధగా చదువులో రాణించడమైనా, తల్లిదండ్రులు, అక్కాచెల్లెళ్లు, సోదరుడి పట్ల విధేయతతో ఉండటమైనా, అతను ఎన్నడూ వెనుకాడలేదు. ఉన్నత పాఠశాల విద్యను అత్యుత్తమ మార్కులతో పూర్తి చేసి, ఒరిస్సా (ప్రస్తుతం ఒడిశా)కు సమీపంలో ఉన్న ఏకైక ఇంజనీరింగ్ కళాశాల అయిన పాట్నా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశం పొందిన ఇద్దరిలో ఒకడిగా నిలిచాడు. అయినప్పటికీ, అతని తండ్రికి అతన్ని కళాశాలకు పంపే స్థోమత లేదు. కానీ అతను ఎన్నడూ నిరాశపడలేదు. అతను పర్లాఖేముండి మహారాజు వద్దకు వెళ్లి, పాట్నా ప్రయాణ ఖర్చులను భరించమని ఆయనను ఒప్పించగలిగాడు. అక్కడికి చేరుకున్నాక, ఎంతోమంది విద్యార్థులు పోటీపడిన రెండు స్కాలర్‌షిప్‌లలో ఒకదాన్ని అతను దక్కించుకున్నాడు. నెలకు లభించే రూ. 35 స్టైఫండ్‌లో, అతను తన ఖర్చుల కోసం రూ. 17 కేటాయించుకుని, మిగిలిన రూ. 18 తన తండ్రికి పంపేవాడు. తద్వారా ఇంటి ఖర్చులు తీరడంతో పాటు, తన సోదరీమణుల చదువుకు కూడా ఆయన భరోసా ఇవ్వగలిగేవాడు. మహిళలను చదువుకోవడానికి ప్రోత్సహించని రోజుల్లో కూడా ఆయన మహిళా విద్యకు ఒక ఛాంపియన్‌గా నిలిచారు. తన ఇద్దరు చెల్లెళ్లు గణితంలో మాస్టర్స్ డిగ్రీ చేసేలా ఆయన చూసుకున్నారు!

ఆయన ఒక అంకితభావం గల కొడుకు, నమ్మకమైన భర్త మరియు ప్రేమగల తండ్రి. ప్రపంచం సమతుల్యంగా ఉండేలా ఆయన చూసుకున్నారు. ఇంజనీర్ అయిన తర్వాత, భువనేశ్వర్‌ను కటక్‌తో కలిపే కువాఖై వంతెనను నిర్మించడం ఆయన మొదటి పని. అది ఇప్పటికీ ఆయన కఠోర శ్రమకు నిదర్శనంగా నిలుస్తోంది. ఆయన జూనియర్ ఇంజనీర్ నుండి తన కెరీర్ శిఖరాగ్రంలో ఒడిశా ప్రభుత్వంలో చీఫ్ ఇంజనీర్ మరియు వర్క్స్ సెక్రటరీ స్థాయికి ఎదిగారు. ఈ క్రమంలో, ఆయన సాధారణం కాని అనేక విషయాలను ప్రవేశపెట్టారు. ఆయన స్వతంత్రంగా, వినూత్నంగా ఆలోచించేవారు మరియు తన కాలానికి చాలా ముందున్నారు. ఆయన తన పనిని హుందాగా, వినయంగా మరియు దయతో చేసేవారు. ఆయన ఎలాంటి అనుచితమైన ప్రవర్తననైనా తిరస్కరించారు. ఉదాహరణకు, మా అమ్మ వండిన చేపల కూరను ఒక కాంట్రాక్టర్ ఇచ్చాడని, అలా చేయడం వల్ల అతనికి ఏదో ఉపకారం చేస్తున్నట్లు కనిపిస్తుందని వాంతి చేసుకున్నారు. నిజాయితీ పట్ల ఆయనకున్న నమ్మకం అంత లోతైనది.

ఆయన ఎప్పుడూ సామాన్యులను ఆదుకునేవారు. ఆయన ప్రజలకు ఉద్యోగాలు ఇచ్చి, వారు వాటిని నిలబెట్టుకునేలా చూసుకునేవారు. ఆయన పదవీ విరమణ చేసిన తర్వాత, చాలా మంది, ముఖ్యంగా ఒక వృద్ధురాలు, ఆయన వద్దకు వచ్చి, ఆయన చేయి పట్టుకుని, తమ కుటుంబం ఈ స్థాయిలో ఉండటానికి ఆయనే కారణమని చెప్పడం మేము చూశాం. ఆయనకు ఆ సంఘటన గుర్తు కూడా లేదు. అవసరంలో ఉన్నవారికి సహాయం చేసే విషయంలో ఆయన ఎప్పుడూ వివక్ష చూపలేదు. కృతజ్ఞత చూపని వారికి సహాయం చేయడం గురించి మా ప్రియమైన అమ్మ ప్రశ్నించినప్పుడు, ఆయన, "సహాయం చేసే అవకాశాన్ని దేవుడు నాకు ఇచ్చాడు, నేను ప్రతిఫలం ఆశించకుండా సహాయం చేస్తాను" అని సమాధానం ఇచ్చేవారు. కర్తవ్యం మరియు సేవ పట్ల ఆయన నిబద్ధత నిస్వార్థమైనది (నిష్కామ కర్మ).

ఒక తండ్రిగా, ఆయన మాతో ఎప్పుడూ కోపం తెచ్చుకోవడం మేము చూడలేదు. ఏమి చేయాలో చెప్పే బదులు, మా ఆసక్తులను కొనసాగించడానికి ఆయన ఎల్లప్పుడూ మమ్మల్ని ప్రోత్సహించి, మాకు మార్గాలను సూచించేవారు - ఇది ఈ రోజుల్లో చాలా అరుదైన ప్రగతిశీల ఆలోచన. మేము ఎగరడానికి ఆయన మాకు రెక్కల కింద గాలిని అందించారు. మా ప్రియమైన అమ్మ, శ్రీమతి సరోజినీ పట్నాయక్ అభ్యంతరం చెప్పినప్పటికీ, మేము ఆ కారణంగా ఆయనను ఆరాధించాము. ఆయన ఆమెకు ఎంతో అంకితభావంతో ఉండేవారు మరియు తన ప్రాణాలకు ప్రమాదం ఉన్నప్పటికీ మా కుటుంబంలో సామరస్యం ఉండేలా చూసుకున్నారు. సంక్లిష్టమైన కుటుంబ లేదా సామాజిక కలహాలను పరిష్కరించేటప్పుడు, లేదా నిస్సహాయులను రక్షించేటప్పుడు, ఆయన ఇతరుల బాధను, అగౌరవ ప్రవర్తనను కూడా ఫిర్యాదు లేకుండా భరించారు. మా



ఫిర్యాదులకు ఆయన సమాధానం "పర్యాయి" (అంటే 'పర్యాని' లేదా 'వదిలేయండి')—ఇది ఇతరుల అవసరాల కోసం బాధను భరించగల ఆయన అసాధారణ సామర్థ్యాన్ని ప్రదర్శించింది. ఆయన ఎల్లప్పుడూ మా కుటుంబానికి, సమాజానికి పునాది మరియు స్తంభంలా నిలిచారు.

మా అమ్మకు క్యాన్సర్ అని నిర్ధారణ అయినప్పుడు ఆయన అంతటి అంతర్గత వేదనలో ఉండటాన్ని మేము చూశాము. ఎవరూ చూడనప్పుడు అర్ధరాత్రి పూట ఆయన ఏడుస్తూ మాకు కనపడేది. ఆమె చనిపోయినప్పుడు ఆయన ఆమెను చాలా మిస్ అయ్యారు. మధ్యాహ్న భోజన సమయంలో ఆమె కోసం వెతికేవారు. ఎందుకంటే, మా అమ్మ క్యాన్సర్‌తో బాధపడుతున్నప్పటికీ, ప్రతిరోజూ ఆయనతో కలిసి భోజనం చేసేలా చూసుకునేది. వారిద్దరి మధ్య ఉన్నది మాటల్లో చెప్పలేని ప్రేమ. ఆయన మమ్మల్నందరినీ చాలా ప్రేమించారు, ముఖ్యంగా తన మనవరాళ్లపై ఆయనకు ప్రత్యేకమైన ప్రేమ ఉండేది. ఆయన మాతో ఎంత ఆప్యాయంగా, సున్నితంగా ఉండేవారో, అంతకంటే ఎక్కువగా వారితో కూడా అంతే ఆప్యాయంగా, ప్రేమగా ఉండేవారు.

మేము మా నాన్నను చాలా మిస్ అవుతున్నాము మరియు ఆయనలో కొంత భాగాన్నైనా కావాలని ఆశిస్తున్నాము. మేము ప్రతిరోజూ మాలో ప్రతి ఒక్కరిలో మరియు మా పిల్లలలో ఆయనను చూస్తాము, ఆయన మమ్మల్ని పిలుస్తున్నట్లుగా అనిపిస్తుంది. ఇప్పుడు మేము తాతయ్య, నానమ్మలమయ్యాము కాబట్టి, ఆ లక్షణాలను మా మనవళ్లలో కూడా చూస్తున్నాము. ఆయన మమ్మల్ని విడిచి వెళ్ళలేదని, మాతోనే కొనసాగుతున్నట్లుగా అనిపిస్తుంది. మీలో చాలా మంది కూడా ఇలాగే భావిస్తారని మాకు నమ్మకం ఉంది. ఆయన మరియు ఆయన వారసత్వం ఈ ప్రపంచంలో శాశ్వతంగా జీవిస్తాయి. ఈ రోజు మా నాన్నగారిని గౌరవించడం ద్వారా ఆయన వారసత్వాన్ని సజీవంగా ఉంచుతున్నందుకు మీకు ధన్యవాదాలు.

ఆయన పిల్లలు: సుకుమార్, శాంతి, శిబా, రీటా, సరోజ్, రామ, ప్రియదర్శిని మరియు జగదీష్ (అల్లుడు)

ఆయన మనవళ్లు, మనవరాళ్లు: అనూజ్, తానయా, రిఖు, శాలిని, అంజన్, అనీష్, అంకిత మరియు ఇప్సిత

ఆయన మునిమనవళ్లు, మునిమనవరాళ్లు: రిషాన్, మీరా, అయనాష్, ఆయారా, నమ్య, ఆర్య, మాయ మరియు కరీనా దేవి

సేకరణ - చౌదరి ప్రసాద్, బెంగళూరు

సంకలనం - జె. వి. చంద్రబాబు

భువన కరణం

సాహసమే ఊపిరి గా... సమాజ హితమే లక్ష్యంగా...

మాల్కన్ గిరి నివాసి, సీనియర్ జర్నలిస్ట్, ఒడిశా లో ప్రముఖ దినపత్రిక సమాజ్ స్టాఫ్ రిపోర్టర్ శ్రీ డబ్బీరు గోపి కృష్ణ పట్నాయక్ ను ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫ్రంట్(యూజేఎఫ్) అధ్యక్షులు డా. ఎం. ఆర్. ఎన్. వర్మ, సమన్వయకర్త డి హరనాథ్ మధురవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గోపి కృష్ణ పట్నాయక్ ను సత్కరించి యూజేఎఫ్ హ్యాండ్ బుక్ ను అందజేశారు. యూజేఎఫ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను తెలుసుకున్న డబ్బీరు గోపి కృష్ణ పట్నాయక్ సామాజిక దృక్పథంతో జర్నలిస్టులు సేవలందించడం అభినందనీయమన్నారు.

సాహసమే ఊపిరి గా.. సమాజ హితమే లక్ష్యంగా...

గత 30 సంవత్సరాలుగా మాల్కన్‌గిరి ప్రాంతంలో జర్నలిస్టుగా పనిచేస్తున్న గోపీ కృష్ణ పట్నాయక్, గతంలో సంబాద్, ఈనాడు, ఈటీవీ తదితర మీడియా సంస్థలతో పనిచేసిన అనుభవం కలిగి ఉన్నారు. ప్రస్తుతం 'సమాజ్' దినపత్రిక మాల్కన్‌గిరి జిల్లా ప్రతినిధిగా పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో సాహసోపేతమైన జర్నలిజం

మాల్కన్‌గిరి ఒకప్పుడు మావోయిస్టు కార్యకలాపాలకు ప్రధాన కేంద్రంగా ఉండేది. కాల్పులు, దాడులు, కిడ్నాప్‌లు, బంద్‌లు, మందుపాతర పేలుళ్లు వంటి ఘటనల మధ్య కూడా అక్కడి ప్రజల సమస్యలు, భద్రతా పరిస్థితులు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన నిరంతరం వార్తలుగా అందించారని గోపి కృష్ణ పట్నాయక్ తెలిపారు.

మావోయిస్టు ఉద్యమానికి సంబంధించిన అనేక కీలక పరిణామాలను ఆయన ప్రత్యక్షంగా కవర్ చేశారు. మావోయిస్టు అగ్రనేతలుగా పేరొందిన గణపతి, కిషన్‌జీ, ఆర్. కె. తదితర నాయకులతో ఇంటర్వ్యూలు నిర్వహించిన అనుభవం తనకు ఉందని గోపీ కృష్ణ పట్నాయక్ పేర్కొన్నారు.

కలెక్టర్ వినీల్ కృష్ణ కిడ్నాప్ ఘటనలో కీలక పాత్ర

మాల్కన్‌గిరి మాజీ కలెక్టర్ వినీల్ కృష్ణ మావోయిస్టుల చేత కిడ్నాప్‌కు గురైన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ సమయంలో ఆయన తన వంతు పాత్ర పోషిస్తూ కలెక్టర్ సురక్షితంగా విడుదల కావడానికి ప్రయత్నాలు చేసినట్లు గోపీ కృష్ణ పట్నాయక్ తెలిపారు.

అలాగే మావోయిస్టుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన భద్రతా సిబ్బంది, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ గ్రేహౌండ్స్ సిబ్బందికి సంబంధించిన అనేక ఘటనలను కూడా ఆయన వార్తలుగా కవర్ చేసినట్లు చెప్పారు.

మావోయిస్టు ప్రభావం నుంచి శాంతి వైపు మాల్కన్‌గిరి

ఒకప్పుడు మావోయిస్టు ప్రభావంతో భయాందోళనలకు గురైన మాల్కన్‌గిరి, ప్రస్తుతం అభివృద్ధి మరియు శాంతి వైపు అడుగులు వేస్తున్న ప్రాంతంగా మారుతోందని ఆయన అభిప్రాయపడ్డారు.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల వాస్తవ పరిస్థితులను దేశ ప్రజలకు తెలియజేయడంలో స్థానిక జర్నలిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. అడవుల్లో నివసించే గిరిజనులు, మారుమూల గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు మీడియా ద్వారా స్వరం కల్పించడమే తన జర్నలిజం లక్ష్యమని తెలిపారు.

జర్నలిజంతో పాటు సామాజిక సేవ

జర్నలిజంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ తాను భాగస్వామ్యమవుతున్నట్లు గోపీ కృష్ణ పట్నాయక్ తెలిపారు.

సమాజ్ దినపత్రిక ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం, గిరిజన మరియు పేద విద్యార్థులకు చదువుకోసం ఆర్థిక సహాయం అందించడం, ఆర్థికంగా వెనుకబడిన రోగులకు వైద్య చికిత్స కోసం సహాయం చేయడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.


మారుమూల గిరిజన ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు, విద్యా అవకాశాలు ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు మధ్యలోనే ఆపకుండా వారికి సాధ్యమైనంత సహాయం చేయడం తన సామాజిక బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.

ప్రజల కోసం జర్నలిజం

"జర్నలిజం అంటే కేవలం వార్తలు రాయడం కాదు. ప్రజల సమస్యలను గుర్తించి, వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం కూడా జర్నలిస్టు బాధ్యత. మాల్కన్‌గిరి వంటి మారుమూల ప్రాంతాల్లో ప్రజల గొంతుకగా పనిచేయడం నాకు గర్వంగా ఉంది" అని గోపీ కృష్ణ పట్నాయక్ పేర్కొన్నారు.

మూడు దశాబ్దాలుగా మాల్కన్‌గిరి ప్రాంతంలో కొనసాగుతున్న తన జర్నలిజం ప్రయాణంలో మావోయిస్టు ఉద్యమం, భద్రతా పరిస్థితులు, గిరిజనుల సమస్యలు, అభివృద్ధి, విద్య, వైద్యం వంటి అనేక అంశాలను ప్రజల ముందుకు తీసుకువచ్చానని ఆయన తెలిపారు.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతం నుంచి శాంతి, అభివృద్ధి వైపు మారుతున్న మాల్కన్‌గిరి ప్రయాణానికి సాక్షిగా నిలిచిన స్థానిక జర్నలిస్టుల్లో డి. గోపీ కృష్ణ పట్నాయక్ ఒకరు.



ఆరోగ్యమస్తు

కాలేయము - హెపటైటిస్ ఇన్ఫెక్షన్లపై - అవగాహన -డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు

ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో చాలామందిని హెపటైటిస్ వైరస్ ఇబ్బంది పెడుతుందిదీని ప్రభావము వ్యాధి పూర్తిగా ముదిరే వరకు తెలియకపోవడం వలన ఎంతోమందికి మరణానికి గురి అవుతున్నారు .మన శరీరంలో ఈ కాలేయము అతిపెద్ద ఆవయవము మరియు అతిపెద్ద రసాయన కేంద్రము, దాదాపు అయిదు వందల రకాల పనులను నిర్వహిస్తుంది. ఆహారములో కొవ్వులను శక్తిగా మారుస్తుంది. జీర్ణ శక్తికి అవసరమైన పైత్యరస మును ఈ కాలేయము నిరంతరము స్రవిస్తుంది. రక్తంలోని హిమోగ్లోబిన్ కణాల నుండి మన శరీరానికి అవసరమైన ఇనుము ను తయారు చేస్తుంది. శరీరావయవములలో ఏర్పడిన హానికర పదార్థాలను విసర్జిస్తూ మనకు రక్షక కవచంలా పనిచేస్తుంది. ఇంతటి క్రియాశీలక మైన ఈ కాలేయానికి నేడు హెపటైటిస్ ఇన్ఫెక్షన్లు అతిపెద్ద విపత్తు గా పరిణమిస్తున్నాయి.కలేయానికి వచ్చే హెపటైటిస్ వ్యాధి కలేయాన్ని పూర్తిగా పాడు చేసి మళ్లీ బాగ చేయలేనంత స్థితి వరకు వచ్చి లివర్ సిరోసిస్ కలిగించి చివరకు లివర్ క్యాన్సర్ గా మారును

అయితే ఈ కాలేయానికి వచ్చే హెపటైటిస్ వైరస్ లు ఏ బి సి డి ఈ అని 5 రకాలు ఉన్నాయి. కాలేయానికి వచ్చే వాపును హెపటైటిస్ అంటారు. అయితే హెపటైటిస్-ఏ ,ఈ ఇన్ఫెక్షన్లు వాటంతట అవే తగ్గిపోతాయి, దీనినే మామూలు భాషలో పచ్చకామెర్లు అంటారు, అయితే బి, సి వైరస్లు మాత్రము చాలా ప్రమాదకరమైనవి, చాలా విచిత్రమైన విషయం ఏమిటంటే హెపటైటిస్ వ్యాధి బారిన పడిన వారికి నూటికి 80 మందికి ఈ విషయం తెలియక పోవడం వల్ల జబ్బులు బాగా ముదిరి తెలిసే సమయానికి ఏమీ చేయలేని స్థితికి చేరుకుంటుంది. సంవత్సరానికి పది లక్షల మంది ఈ వ్యాధితో చనిపోతున్నారు. ఈ వ్యాధి ఒక నిశ్శబ్ద శత్రువు గా ఉంటుంది, లక్షణాలు ఏమనగా- కామెర్లు, పొట్టలో నీరు చేరడం, కాళ్లవాపులు, మత్తుగా ఉండడం ,వాంతులు, వికారము, విరేచనాలు, ఆకలి లేకపోవడం, శక్తి తగ్గడం, కడుపు నొప్పి, నీరసించిపోవడం, బిపి షుగర్ ఉన్న వారిలో ఈ వ్యాధి లక్షణాలు మరింత తీవ్రంగా ఉంటాయి.

కారణాలు ఏమనగా - జీవనశైలి మార్పులు, వ్యసనాలు అనగా పొగాకు చుట్ట బీడీ సిగరెట్ కాల్చడం, ఆల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం, కలుషిత నీరు కలుషిత ఆహారం తీసుకోవడం వలన, వ్యాధి ఉన్నవారికి సూదులతో పొడిచిన పచ్చబొట్లు ఇతరులకు వాడినప్పుడు చెవులు ముక్కులు కుట్టించు కున్నప్పుడు ,కలుషిత రక్తం మార్పిడి వలన సూదులు స్టెరిలైజ్ చేయకపోవడం వలన.కాలేయంలో ఎక్కువ కొవ్వు చేరడం వలన ఫ్యాటి లివర్ డిసీజ్ వస్తుంద

వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఏమనగా -

లివర్ ఫంక్షన్ టెస్ట్, కడుపు అల్ట్రాసౌండ్ స్కానింగ్, కడుపు సి.టి స్కాన్, లివర్ ఎంజాయ్మ్ వైరల్ లోడ్ పరీక్షలు, పీసీఆర్ టెస్ట్ లు, జీర్ణాశయ ఎండోస్కోపీ టెస్ట్ లు, ఫైబ్రో స్కాన్, నివారణ - వ్యక్తిగత - పరిసరాల పరిశుభ్రత అతి ముఖ్యము, కలుషిత నీరు ఆహారము తీసుకోకూడదు, ఈ వ్యాధి గర్భిణీ నుండి బిడ్డకు కూడా సంక్రమించును, ఈ వ్యాధికి వ్యాక్సిన్ కూడా ఉంది జనరల్ గా మూడు సార్లు ఇస్తారు, బిడ్డ పుట్టినపుడు తర్వాత ఆరు నెలలకు ఒకసారి ఈ టీకా ఇస్తారు, ఈ వ్యాధికి బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలి ప్రోటీన్ విటమిన్స్ ఉన్న ఆహారం ఇవ్వాలి. వైద్యుని సంప్రదిస్తే ఇది పెద్ద సమస్య ఏమీ కాదు, హెపటైటిస్ దీర్ఘకాలంగా ఉంటుంది కానీ ఎటువంటి లక్షణాలు చూపించకపోవడం ఉన్న వ్యాధి ముదిరి లివర్ సిర్రోసిస్ గా మారి చివరకు లివర్ క్యాన్సర్గా మారి మరణమునకు దారితీయును.

వ్యవస్థాపక సీమ

మా టూ వీలర్స్ షో రూమ్

మన ఉత్తరాంధ్ర లో ఉన్న మన శిష్టకరణాల వారెవరైనా సరే మా దగ్గర టూ వీలర్ కొన్నట్టయితే వారికి ఫైనల్ బిల్లు లో ప్రత్యేక డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుంది..గమనించగలరు. కామదాయి బజాజ్ షోరూం సాలూరు

పిక్ లో ఇచ్చిన ఫోన్ నంబర్స్ ను కాంటాక్ట్ చేయండి.

బండి కొన్న మనవారికి పై వూరివారికి బండి సర్వీసింగ్ లో ప్రిఫరెన్స్ ఇచ్చి ముందుగా చేయించడం జరుగుతుంది.

'- కొట్టక్కి రాంప్రసాద్



శ్రీ ఆర్క్ వాస్తు కన్సల్టెన్సీ

పార్వతీపురం పట్టణానికి చెందిన మన శిష్టకరణం సభ్యులు శ్రీ ఉరిటి అరుణ్ కుమార్ కి అభినందనలు. వారు పార్వతీపురంలో శ్రీ ఆర్క్ వాస్తు కన్సల్టెన్సీని స్థాపించి, దేశంలో ఎక్కడికైనా ఆన్‌లైన్ సేవలను అందిస్తూ, నివాస గృహాలు, వాణిజ్య భవనాలు, పాఠశాల భవనాలు మొదలైన వాటికి సంబంధించిన వాస్తు విషయాలలో తమ చెల్లింపు సేవలను అందిస్తున్నారు.



ఐక్యవేదిక విశేషాలు

విజ్ఞప్తి

మా కార్యకలాపాలకు ఆర్థిక సహకారం అందించాలని సంఘ సభ్యులందరికీ మా హృదయపూర్వక విజ్ఞప్తి. ఎంత మొత్తమైనా మా బృందానికి మరింత స్ఫూర్తినిస్తుంది. మీ ధన సహాయం ఈ పక్కన ఇచ్చిన ఏ పద్ధతిలోనైనా చేయవచ్చు.

గమనిక: పారదర్శకతకు కట్టుబడి, ఐక్యవేదిక యొక్క ఆర్థిక నివేదికలు అందరి పరిశీలనకు అందుబాటులో ఇక్కడ ఉన్నాయి.

Scan & Pay

UPI: sistakaranamikyavedika@cnrb

A/c Transfer

Name: Sistakaranam Ikyavedika
Bank: Canara Bank
Branch: Hyderabad Gauthamnagar
Account No.: 120031417406
IFSC: CNRB0008686

లేఖకు సబ్ స్క్రైబ్ చేయడం ఎలా?

ప్రతి నెలా మొదటి ఆదివారం శిష్టకరణం లేఖను 100కు పైగా శిష్టకరణం వాట్సప్ గ్రూపుల్లో పోస్ట్ చేస్తున్నాము. మీరు ఇప్పుడు నెలనెలా వచ్చే శిష్టకరణం లేఖ (ఆంగ్లం మరియు తెలుగు) యొక్క మీ వ్యక్తిగత కాపీకి (ప్రస్తుతం ఉచితం) సబ్ స్క్రైబ్ చేయవచ్చు.

1) మీరు ఏ శిష్టకరణం వాట్సప్ గ్రూప్లో మెంబర్ కాకపోతే మీ పర్సనల్ వాట్సప్ నెంబరుకు ప్రతి నెలా లేఖను పంపగలము. ఈ విషయమై సదాశివుని లక్ష్మణరావును 92477 83307 నెంబరులో సంప్రదించవచ్చు.

2) మీకు వాట్సప్ నెంబర్ లేకపోతే మీ పర్సనల్ ఈమెయిల్ కు ప్రతి నెలా లేఖను పంపగలము. ప్రస్తుతం మేము మా వద్ద రిజిస్టర్ చేసుకున్న 19 మంది ఇమెయిల్ సబ్స్క్రైబ్లకు పంపుతున్నాము. ఈ విషయమై lekha@skiv.online కు ఇమెయిల్ పంపండి.

ఇదే కాక ప్రతి నెలా శిష్టకరణం ఐక్యవేదిక ఫేస్ బుక్ పేజీ లో మరియు వెబ్ సైట్ ఆర్కైవ్స్ లో కూడా శిష్టకరణం లేఖను పోస్ట్ చేయడం మీరు గమనించవచ్చు.

ఐక్యవేదిక విశేషాలు

ఐక్యవేదిక బృందం

బృంద సభ్యులు		లేఖ వార్తాపత్రిక	లేఖ అవార్డ్స్	టెక్నాలజీ & సోషల్ మీడియా	స్పోర్ట్స్ & ఇతర కార్యకలాపాలు
ఎస్ నరహరినాథ్	9881403533	వ్యవస్థాపక ప్రచురణకర్త	ప్రాజెక్ట్ డైరెక్టర్	ప్రోగ్రామ్ మేనేజర్	స్పోర్ట్స్
దశమంత్రి నరేష్	9640567625	కరెస్పాండంట్	ఫైనాన్స్ డైరెక్టర్	టీమ్ కో-ఆర్డినేటర్	స్పోర్ట్స్, వివాహ వేదిక
నరసింహారావు మంత్రి	8712715448	ఉప సంపాదకులు	వెన్యూ డైరెక్టర్		
రవి కరకవలస	9652233372	ఉప సంపాదకులు	నామినేషన్స్ డైరెక్టర్	సాంకేతిక సలహాదారు	
సురేష్ డబ్బీరు	9674974097		ప్రెజెంటేషన్ డైరెక్టర్	ఆడియో విజువల్ సపోర్ట్	
జేవీ చంద్రబాబు	8074800939	ముఖ్య సంపాదకులు	పీఆర్ డైరెక్టర్		
వందన ఆదివిష్ణు	8056018566	ముఖ్య ప్రచురణకర్త	అజెండా; యాంకరింగ్	కంటెంట్ విజువలైజర్	
దశమంతరావు శిల్ప	9933398792	ఉప ప్రచురణ కర్త	బ్రాండింగ్; యాంకరింగ్	కంటెంట్ విజువలైజర్	
ఆర్తి పట్నాయక్	8319111213	సహ సంపాదకులు	కంటెంట్ క్రియేటర్		
ఎంపీ అనురాధ	8639212927	సహ సంపాదకులు	కంటెంట్ క్రియేటర్	కంటెంట్ క్రియేటర్	
మంత్రి బాల గంగాధర్	9046786101	కరెస్పాండంట్	జర్నీ డైరెక్టర్		
శ్రీనివాస లుంబూరు	7869479400	కరెస్పాండంట్			
అవిలాల శ్రీధర్	7075735811	కరెస్పాండంట్			
సదాశివుని లక్ష్మణ రావు	9247783307	గౌరవ సంపాదకులు	ప్రధాన జ్యూరీ		
చౌదరి ప్రసాద్	9482549472	ముఖ్య సలహాదారు	ప్రధాన జ్యూరీ		
రాజేష్ అంపాలం	9476482182		కంటెంట్ క్రియేటర్	సోషియల్ మీడియా అడ్మిన్.	
భరత్ వికాస్ నెపాడ	8297671717		జర్నీ కో-ఆర్డినేటర్	కంటెంట్ క్రియేటర్	
దశమంత్రి హేమంత్	7075564676		ఈవెంట్ అకౌంటెంట్		స్పోర్ట్స్, ట్రస్ట్ అకౌంటెంట్
చంద్రమౌళి డబ్బీరు	7013942649		హాస్పిటాలిటీ డైరెక్టర్	కంటెంట్ క్రియేటర్	
హర్షవర్ధన్ ఉరిటి	9704284864		ఎగ్జిక్యూటివ్ - లాజిస్టిక్స్		స్పోర్ట్స్ రికార్డుల నిర్వహణ
ఆశిష్ బెహరా			ఎగ్జిక్యూటివ్ - బ్రాండింగ్		స్పోర్ట్స్ బ్రాండింగ్
కిరణ్ శ్రీనివాస్ కె			ప్రధాన ప్యాట్రన్	సాంకేతిక సలహాదారు	ప్రధాన సలహాదారు
చక్రపాణి డి			ప్రధాన ప్యాట్రన్		ప్రధాన సలహాదారు
విజయ్ శేఖర్ కె			ప్రధాన ప్యాట్రన్	సాంకేతిక సలహాదారు	ప్రధాన సలహాదారు
అరుణ్ కుమార్ వై			ప్రధాన ప్యాట్రన్		ప్రధాన సలహాదారు
మురళి బి					కెరీర్ హెల్ప్
బీవీ రమణ ప్రసాద్					ప్రధాన ప్యాట్రన్
ప్రతాప్ రాజ్ టి			కంటెంట్ క్రియేటర్		
సత్యానంద్ డి	7029010508				క్రికెటర్
వంశీ ఆర్	90321 59461				క్రికెట్ నిర్వాహకులు
బెనర్జీ ఎం					క్రికెటర్
కాళీ ప్రసాద్ కె					క్రికెటర్
ఎంపీ గౌరీ ప్రసాద్					క్రికెటర్ కెరీర్ హెల్ప్
గౌరంగ్ బెహరా					క్రికెట్ నిర్వాహకులు
అనిల్ వాండ్రంగి				ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్	క్రికెటర్
అరుణ్ బలివాడ				ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్	క్రికెటర్
సుమన్ పట్నాయక్				ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్	
వెంకట్ వత్సల్				ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్	
ముంగండ శ్రీనివాస్		కరెస్పాండంట్		ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్	కుడో ఎక్స్పర్ట్